జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

Ph : 7660027682

SNEHA MACS LTD

"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"

స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా

5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ

గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం

H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

సంపుటి 16 సంచిక 148 విశాఖపట్నం బుధవారం 24 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

## బాబుకు మరో స్టార్ క్యాంపైనర్ వచ్చేసింది..: జగన్



ఉరవకొండ: చంద్రబాబుకు మరో స్టార్ క్యాంపైనర్ వచ్చేసిందని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఉరవకొండలో వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంలో సీఎం పాల్గొని బటన్ నొక్కి డబ్బులు పొదుపు మహిళల ఖాతాల్లో జమ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు పెద్దపీట వేశామని జగన్ పేర్కొన్నారు. అక్కచెల్లెమ్మల సాధికారత ఉద్యమానికి మన ప్రభుత్వం అండగా ఉందని ఉద్ఘాటించారు. పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని.. ఎన్నికలయ్యాక మేనిఫెస్టో చెత్త బుట్టలో పడేశాడని గుర్తు చేశారు. అక్టోబర్ 2016 నుంచి ఆ అక్కాచెల్లెమ్మలకు సున్నా వడ్డీ పథకం రద్దు చేయడంతో పొదుపు సంఘాల రుణాలు కాస్త.. తడిసి మోపెడై వడ్డీలు, చక్రవడ్డీలు కట్టుకునే పరిస్థితికి వచ్చిందన్నారు. చంద్రబాబు మోసానికి ఏ గ్రేడ్, బీ గ్రేడ్ సంఘాలు కూడా కిందకు పడిపోయాయన్నారు.

**చంద్రబాబుకు మరో స్టార్ కాంపైనర్ వచ్చేసింది..**


కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలపై పరోక్ష విమర్శలు చేశారు. ఏనాడూ మంచి చేయని చరిత్ర ఉన్న చంద్రబాబు కోసం పక్క రాష్ట్రం, పక్క పార్టీల్లోనూ స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారని అన్నారు. మంచినే నమ్ముకున్న తనకు అలాంటి వాళ్ల అవసరం ఏమాత్రం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని చీల్చిన పార్టీలో కూడా చంద్రబాబు అభిమానులు కొందరు స్టార్ క్యాంపైనర్లుగా తయారయ్యారని ఆయన సెటైర్లు వేశారు. వై.ఎస్.షర్మిల, కాంగ్రెస్, బిజెపి, జనసేన పార్టీల పేర్లు ప్రస్తావించకుండా స్టార్ క్యాంపెయినర్లంటూ జగన్ పరోక్ష విమర్శలు చేశారు. చంద్రబాబును జాకీలు పెట్టి పైకెత్తేందుకు చాలామంది పనిచేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అమరావతిలో చంద్రబాబు భూములకు బినామీలు ఉన్నట్టే మనుషుల్లోనూ, ఇతర పార్టీల్లోనూ చంద్రబాబుకు కూడా స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని విమర్శించారు.

## ఫిబ్రవరి 16న ఎలక్షన్స్..?




అమరావతి: లోక్ సభ ఎన్నికలు ఏప్రిల్ 16వ తేదీ నుంచి జరుగుతాయనే అర్థం వచ్చేలా ప్రధాన ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి ఢిల్లీలోని 11 జిల్లాల ఎన్నికల అధికారులకు ఓ సర్క్యులర్ జారీ అయింది. ఈ కాపీ సోషల్ మీడియాకు ఎక్కింది. దీనిపై ఎన్నికల సంఘం తాజాగా వివరణ ఇచ్చింది. ఈ తేదీ కేవలం రిఫరెన్స్ కోసం ప్రస్తావించింది మాత్రమేనని పేర్కొంది..ఆ సర్క్యులర్ తో లోక్ సభ ఎన్నికలు ఏప్రిల్ 16వ తేదీ నుంచి మొదలవుతాయా? అనే చర్చ జరిగింది. అయితే, అధికారి కంగా ఈసీ ప్రకటించకపో వడంతో గందరగోళం నెలకొంది. ఈ సర్క్యులర్ పై వివరణ ఇవ్వాల్సిందిగా మీడియా ప్రతినిధులు ఎన్నికల సంఘాన్ని సంప్రదించారు.ఈ సర్క్యులర్ పై ఢిల్లీ సీఈవో కార్యాలయం ఎక్స్ వేదికపై వివరణ ఇచ్చింది. ఈ తేదీలు కేవలం రిఫరెన్స్ కోసమేనని స్పష్టం చేసింది. ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆఫీసు నుంచి ఓ సర్క్యులర్ పై పలు మీడియా సంస్థలు స్పష్టత కోరాయని సీఈవో ఆఫీసు పోస్టులో పేర్కొంది. ఏప్రిల్ 16,2024 తేదీ 2024 లోక్ సభ ఎన్నికలవేనా? అనే ప్రశ్నలు వేశాయని తెలిపింది.ప్రతిసారి ఎన్నికల సమయంలో ఈ సంప్రదాయాన్ని ఈసీ పాటిస్తుందని కొన్ని వర్గాలు తెలిపాయి. ముందుగా ఒక రిఫరెన్స్ డేట్ పెట్టుకుని అందుకు అనుగుణంగా ముందస్తు కార్యకలాపాలను ఎన్నికల అధికారులు పూర్తి చేస్తారు.

## రాహుల్ యాత్రను అడ్డుకున్న పోలీసులు ..



న్యూఢిల్లీ : రాహుల్ జోడో న్యాయ్ యాత్ర అస్సాం రాజధాని గువహటిలోకి ప్రవేశించకుండా పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను తోసివేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు యాత్రను నగరంలోకి అనుమతించడం లేదని సోమవారం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ పేర్కొనడం గమనార్హం.ఐదువేలకు పైగా కాంగ్రెస్ కార్యకర్తలు గువాహటికి చేరుకున్నారు. పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని బారికేడ్లతో అడ్డుకునేందుకు యత్నించారు. ఆగ్రహించిన కార్యకర్తలు బారికేడ్లను దాటుకుని దూసుకువెళ్లారు. పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం జరగడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఉద్రిక్తతలపై రాహుల్ మాట్లాడారు. "ఇదే మార్గంలో బజ్‌రంగ్ దళ్ యాత్ర చేపట్టింది. బిజెపి చీఫ్ నడ్డా ర్యాలీ నిర్వహించారు. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాలేదు. ఇప్పుడు మాత్రం మాకు బారికేడ్లు పెట్టారు. మేం బారికేడ్లను మాత్రమే దాటాం. చట్టాన్ని అతిక్రమించలేదు. మమ్మల్ని బలహీనులమని అనుకోకండి. కాంగ్రెస్ కార్యకర్తల శక్తి ఇది " అని అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయాల్సిందిగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ పోలీసులను ఆదేశించారు.

**మేఘాలయ యూనివర్శిటీలోకి అనుమతి నిరాకరణపై రాహుల్ ధ్వజం**

మేఘాలయ యూనివర్శిటీలోకి కేంద్రం అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. విద్యార్థులతో ముఖాముఖీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచనల మేరకే అధికారులు ఆంక్షలు విధించారని మండిపడ్డారు.

## కంచె నిర్ణయంపై పునరాలోచించండి : ప్రధానికి మిజో విద్యార్థి సంఘం లేఖ

ఐజ్వాల్ : ఇండో-మయన్మార్ సరిహద్దుల మధ్య కంచె నిర్మాణం నిర్ణయంపై పునరాలోచించుకోవాలని మిజోరం విద్యార్థి సంఘం మంగళవారం ప్రధాని మోడీకి లేఖ రాసింది. ఈ లేఖను రాష్ట్ర గవర్నర్ హరిబాబు కంభంపాటి ద్వారా ప్రధానికి పంపింది. కంచె నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు అత్యున్నత విద్యార్థి సంఘం మిజో జిర్లారు పాల్ (ఎంజెడ్‌పి) ఆ లేఖలో పేర్కొంది. గిరిజనులు వీసా అవసరం లేకుండా సరిహద్దు దేశంలోకి 16కి.మీ ప్రయాణించే అవకాశం కల్పిస్తూ ఇండో-మయన్మార్‌ల మధ్య కుదిరిన పరస్పర అంగీకార ఒప్పందం ఎఫ్ఎంఆర్ రద్దవుతుందని పేర్కొంది. దీంతో ఇరు దేశాల్లో నివసిస్తున్న జో కమ్యూనిటీ మధ్య విభజన ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. వలసరాజ్యాల కాలం నుండి పరిపాలనా విభాగంతో



విభజించినా, వలసవాదం అంతమైన అనంతరం అంతర్జాతీయ సరిహద్దులు ఏర్పాటు చేసినా.. ఇప్పటివరకు జో ప్రజలు విడిపోయినట్లుగా భావించడం లేదని ఆ లేఖలో పేర్కొంది.

## టైం.. డేట్ చెప్పండి ..వస్తా..

### వైవి సుబ్బారెడ్డికి షర్మిల సవాల్



ఇచ్ఛాపురం : వైవీసుబ్బారెడ్డికి వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. ఏపీలో వైసీపీ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సుబ్బారెడ్డికి షర్మిల సవాల్ చేశారు.. డేట్.. టైం.. వాళ్లు చెప్పినా సరే.. నన్ను చెప్పమన్నా సరే.. వస్తా.. అంటూ సవాల్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని షర్మిల డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన షర్మిల మంగళవారం నుంచి జిల్లాల పర్యటన చేపట్టారు. .ఇందులో భాగంగా పలాస సమీపంలో షర్మిల ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. కాంగ్రెస్ స్థానిక నేతలతో కలిసి బస్సెక్కిన షర్మిల.. ప్రయాణికులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి, సమస్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను ఇకపై జగనన్న గారూ అనే సంబోధిస్తానంటూ పేర్కొన్నారు. జగన్ రెడ్డి గారూ అని పిలిస్తే అధికార పార్టీ నేతలకు నచ్చడం లేదని, అందుకే ఇకపై జగనన్న గారూ అనే పిలుస్తానని చెప్పారు

**ఇచ్ఛాపురం చేరుకున్న వైఎస్ షర్మిల**

కాగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కొద్ది సేపటి క్రితం ఇచ్ఛాపురం చేరుకున్నారు. రోడ్డు మార్గం గుండా కె వి పి రామచంద్ర రావు, ఎన్. రఘువీరా రెడ్డి, జెడి శీలం , గిడుగు రుద్రరాజుతో కలసి ఇక్కడికి చేరుకున్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర ముగింపుకు చిహ్నంగా నిర్మించిన స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇక వైఎస్ఆర్ పోరాటానికి కొనసాగింపుగా పేదల పక్షాన నిలబడేందుకే తాను వచ్చానన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఇ "వైఎస్ఆర్ పాదయాత్ర ఇచ్ఛాపురంలోనే ముగిసింది. ప్రజల కష్టాలను చూసి ఆయన ఒక్క అవకాశం అడిగారు. సీఎం అయ్యాక 46 లక్షల మందికి పక్కా ఇళ్లు కట్టించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల మేలు కోసం ఇదే ఇచ్ఛాపురం నుంచి నా ప్రస్థానం మొదలైంది. దీన్ని ప్రజలు ఆశీర్వదించాలి.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS · PAY BACK TO SOCIETY · SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS · SNEHA CLUB · 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## యలమంచిలి నియోజకవర్గం నుంచి ఏటీపీపి తరపున అసెంబ్లీకి పోటీ చేయనున్న దువ్వాడ విజయ్ కుమార్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆవిర్భవించింది. ఈ పార్టీకి సంబంధించి పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కటికల శివభాగ్యారావు గారి ఆదేశాల ప్రకారం ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేయు అభ్యర్థులను ప్రకటించింది. ఎలమంచిలి నియోజకవర్గం నుంచి దువ్వాడ విజయ్ కుమార్ పోటీ చేయనున్నారని సి డబ్ల్యూ సి మెంబర్ నేరెళ్ల కోటేశ్వర్ ప్రకటించారు ఈ నాయకులు 10 ఆశయాలు, 9 ప్రగతి వరాలు, 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికలలో విజయం సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నగరంలోని 34 డివిజన్ లో మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ డివిజన్ నేతలు నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంఎస్ బేగ్ పాల్గొని కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. నేటి యువతకి నారా లోకేష్ రోల్ మోడల్ అని ఎంఎస్ బేగ్ ఈ సందర్భంగా అన్నారు. టీఎన్టీయూసీ పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సయ్యద్ నూరుద్దీన్, షేక్ అహ్మద్, మరియన్న దాస్, వీరబాబు, దుర్గారావు, లక్ష్మయ్య, దీన, రాజేశ్వరి, కిళ్ళి కొట్టు శ్రీనన్న, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం పశ్చిమ నియోజకవర్గ కార్యనిర్వాక కార్యదర్శి దాసరి దేవేంద్ర సాయి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు



గుడ్లవల్లేరు ప్రజాపాలన : 43రోజుల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం హామీతో సమ్మె విరమించిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు మంగళవారం విధుల్లో చేరారు. అంగన్వాడీ డిమాండ్లలో 10 నెరవేరుస్తూ, మిగతా 3 డిమాండ్లను జులై నాటికి నెరవేర్చే విషయంలో స్పష్టమైన హామీని యివ్వడంతో సోమవారం రాత్రి రాష్ట్ర అంగన్వాడీ యూనియన్ నాయకులు సమ్మె విరమించినట్లు ప్రకటించారు. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు మంగళవారం గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో విధుల్లో చేరుతున్నట్లు నివేదిక సమర్పించారు. అనంతరం అంగన్వాడీ, సిఐటియు నాయకులు జయలక్ష్మి, బివి శ్రీనివాస్, ఆర్సీపి రెడ్డి లు మాట్లాడుతూ ఐక్యంగా పోరాడి సాధించామన్న హర్షాన్ని వెలిబుచ్చుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి, సమ్మెకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రాజెక్టు, సెక్టార్ లీడర్లను సత్కరించారు.

## కాపా ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



నూజివీడు, జనవరి 23, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు మాజీ ఏఎంసి చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూజివీడు పట్టణంలోని తన కార్యాలయంలో కాపా శ్రీనివాసరావు టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసిన నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాపా మాట్లాడుతూ రాష్ట్రంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి, నిరుద్యోగులు కోసం అందరూ మద్దతు తెలిపి భారీ మెజార్టీతో టిడిపి ని గెలిపించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల కలయికతో ఎన్నికలకు వెళ్తున్నామని, అందరూ కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ తెలుగురైతు అధ్యక్షులు అక్కినేని చందు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు, అన్నవరం గ్రామ ఉప సర్పంచ్ చలసాని గోపాలకృష్ణ, నరసింహారావు, ఓరుగు రఘు, చల్లగుళ్ల చిట్టిబాబు, శంకర్, బోస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ విప్ పదవి కోసం జిల్లా కేంద్రంను అమ్ముకున్న ముదునూరి



నరసాపురం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం ప్రజలను ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజులు అభివృద్ధి పేరుతో చేసిన మోసాలకు న్యాయం చేయాలంటూ నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు చెవిలో పువ్వులతో నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ నరసాపురంలో అభివృద్ధి కన్నా అవినీతి ముందంజలో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ప్రధానంగా మూడు హామీలు ఇచ్చారని అన్నారు. మొదటి హామీ జిల్లా కేంద్రం కాగా దాన్ని ఎమ్మెల్యే తన చీఫ్ విప్ పదవి కోసం అమ్మేసుకున్నారని ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి భీమవరం ఎమ్మెల్యే నాకు మంత్రి పదవి వద్దు జిల్లా కేంద్రం కావాలని అడిగారని ఆయన బహిరంగ సభలో చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండవది నరసాపురంకు మెడికల్ కాలేజీ మంజూరు అయ్యిందని ఆర్భాటాలు చేసి పాలకొల్లుకు తరలించారని అన్నారు. మూడో హామీ సీఎం జగన్ ను నియోజకవర్గంకు తీసుకు వచ్చి జిల్లా కేంద్రం, మెడికల్ కాలేజీ కంటే గొప్ప అభివృద్ధి పనులని చెప్పి నవంబర్ 2022 లో రూ. 3,200 కోట్ల అభివృద్ధి పనులకు బటన్ నొక్కి శంకుస్థాపన చేశారని పనులు 3 నెలల్లో పనులు మొదలుపెడదామని చెప్పిన ఎమ్మెల్యే 14 నెలలు గడిచినా ఏ పని మొదలు కాలేదని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తాగునీరు, మొల్లపర్రు రెగ్యులేటర్, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వియర్ ఛానల్, శేషావతారం కాలువ ఆధునీకరణ పనులను, ఫిషింగ్ హార్బర్, ఆక్వా యూనివర్సిటీలకు శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభించలేదని తెలియజేస్తూ సబ్ కలెక్టరుకు వినతి పత్రం అందజేశామని ఆయన తెలిపారు. వసిష్ఠ వారధి పనులు ఆపటం కోసం మీకు మీరే కోర్టులకు వెళ్లి దాన్ని ప్రతిపక్షాలపై రుద్దుతున్నారని ఆయన %జూ% అన్నారు. ప్రజలను ఏమార్చడం తప్ప అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే ప్రసాదరాజు నియోజకవర్గానికి వేలకోట్లతో అభివృద్ధి ఏం చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ళల్లో చేసిన అభివృద్ధిపై ప్రజల తరపున బహిరంగ చర్చకు తాను సిద్ధమని, ఎమ్మెల్యే సిద్ధమా అని మాధవ నాయుడు సవాల్ విసిరారు.

## ఇన్సూరెన్స్ కంపెనీల లెక్కలేని తనం- ఇబ్బందుల్లో వాహనదారులు




మచిలీపట్నం జనవరి 23 ప్రజాపాలన: ఎవరైనా వాహనం కొని ఇన్సూరెన్స్ కంపెనీల వద్ద కు వెళితే ఏజెంట్లు వారి జీవితాలతో ఆడుకుంటున్నారని తెలుస్తుంది. ఏదైనా కొత్త వాహనం కొంటే దాని మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ ఆ వాహనం లైఫ్ టైం 15 సంవత్సరాలు ఇస్తుంది. ఇన్సూరెన్స్ కంపెనీలు మాత్రం పది సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఫుల్ ఇన్సూరెన్స్ చేయించుకోకుండా వాహనదారులను ఇబ్బంది పెడుతున్నాయి. పైనున్న ఫోటో 2012 మోడల్ స్ప్లెండర్ ప్రో రెండు సంవత్సరాల క్రితం యాక్సిడెంట్లో వెహికల్ ఛాసిస్ దెబ్బతిన్నదని ఇన్సూరెన్స్ కంపెనీకి వెళితే ఇన్సూరెన్స్ రాదు అని చెప్పారు. బండి కొన్నప్పుడు నుంచి యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లోనే ఇన్సూరెన్స్ చేస్తున్నారు. ఈ సంవత్సరం ఇన్సూరెన్స్ చేయించడానికి వెళితే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ మాత్రమే చేస్తాము అని చెబితే వాహనదారుడు వెనక్కి వెళ్లి పోయిన పరిస్థితి. పోలీస్ వారు ఇన్సూరెన్స్ లేకపోతే ఫైన్ వేస్తారు. ఇదే అదనగా కొంతమంది బోగస్ ఏజెంట్లు నకిలీ ఇన్సూరెన్స్ పేపర్లతో మోసం చేయడం పరిపాటి అయిపోయింది. గతంలో చింతగుంటపాలెంలో రాత్రి ఇంటి ముందు పార్కు చేసి ఉన్న ఆటో తెల్లవారేసరికి కాలిపోవడం వారు ఇన్సూరెన్స్ కంపెనీకి వెళితే ఇది ఫేక్ ఇన్సూరెన్స్ దీనికి ఇన్సూరెన్స్ రాదు అని చెప్పటం వల్ల ఆటో యజమాని ఇబ్బందులకు గురయ్యాడు. వారి నిరక్షరాస్యతను అడ్డుపెట్టుకొని నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలు ఇవ్వడం ఏదైనా జరిగినప్పుడు క్లెయిమ్ రాకపోవడం వల్ల వాహనదారుల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలాగా ఉంది. కొత్త వాహనం అమ్మేటప్పుడు కొనుక్కునేవారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే అమ్మాలి అనే రూల్ పెడితే ప్రతి వ్యక్తి ముందుగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని వాహనం కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా పల్లెటూర్లలో ఒక్కొక్క ఇంటిలోనూ మూడు నాలుగు వారాలు ఉంటున్నాయి, వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండడం లేదు. దీనివల్ల జరగరానిది ఏదైనా జరిగితే ఇన్సూరెన్స్ కంపెనీలు వారికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వల్ల వాహనాన్ని మిస్ యూస్ చేశారని క్లైమ్ లు చెల్లించడం లేదు. అధికారులు చొరవ తీసుకుని ఇటువంటి సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేడే "ఆడుదాం ఆంధ్రా" నియోజకవర్గ ఆటల పోటీలు ప్రారంభం



నూజివీడు, జనవరి 23, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు నియోజకవర్గం స్థాయి "ఆడుదాం ఆంధ్రా" ఆటల పోటీలు డి.ఎ.ఆర్ కాలేజీలో ది. 24-1-2024 బుధవారం ఉదయం నుండి నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. సోమవారం నాడు వ్యాయామ ఉపాధ్యాయులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ మార్కింగ్ చేసిన ప్రాంతాలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం జరిగే ఆటల పోటీలకు నియోజకవర్గంలోని నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలాలలోని పురుషులు, మహిళల క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. మండలంలో జరిగిన పోటీలలో విజేతలుగా గెలుపొందిన టీంలు మాత్రమే పాల్గొంటాయని, ఆన్లైన్ చేసిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా నూజివీడు, ముసునూరు ఎంపిడిఓ లు విజయకుమార్, రాణి ను మాట్లాడుతూ ఆటలలో పాల్గొనే క్రీడాకారులు రిజస్ట్రేషన్ ఫారములు, ఆధార్ కార్డులతో సంభందిత సచివాలయం సెక్రటరీలతో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, ఆలీఖాన్, ప్రభాకర్, సుగుణరావు, సతీష్, నాగేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్, సుకుమార్, నాగేశ్వరరావు, వనజ, రాణి, ప్రమీల, ఉమ, సరళ, నాగరాజు, శివనాగేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## వరుస చోరీలతో బెంబేలుతున్న మచిలీపట్నం ప్రజలు

మచిలీపట్నం జనవరి 23 ప్రజాపాలన : ఎప్పుడు లేని విధంగా దొంగతనాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. నగరంలో కొన్ని రోజుల నుండి ఏదో ప్రాంతంలో దొంగతనాలు పోలీసులకు సవాల్ గా మారింది. పట్టపగలు ధాన్యం వ్యాపారింటిలో చోరీ, పట్టణంలో ప్రముఖ ఫోటో స్టూడియోలో షాపు సీలింగ్ ద్వారా ప్రవేశించి కెమెరాలు చోరీ సంఘటన మరువకముందే రాత్రి మరో ఘటన. 2003 చివరినాటికి ఆంధ్రప్రదేశ్ లో కృష్ణాజిల్లా 9.404 కేసులతో 15వ స్థానం కి దిగజారడంతో ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. తాజాగా స్థానిక శ్రీనివాస్ నగర్ కాలనీలో దత్తాత్రేయులు కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగకు హైదరాబాద్ వెళ్లారు. ఈరోజు వచ్చేసరికి తలుపులు పగలగొట్టి ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 140 గ్రాముల బంగారం, వెండి వస్తువులు, రూ: 80 వేలు నగదు చోరీకి గురైందని బాధితులు క్రాంత్ తెలిపారుసమాచారం అందుకున్న చిలకలపూడి సిఐ సతీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి యువతకి నారా లోకేష్ ఆశాకిరణం

**తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ నేత దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు ఆశాజ్యోతి నారా లోకేష్**

**తాత ఎన్టీఆర్ వారసత్వంతో తండ్రికి మించిన తనయునిలా ప్రజాసేవకై నిమగ్నమైన లోకేష్**

**భారీ కేక్ కటింగ్, భారీ అన్న దాన కార్యక్రమం,వేలాది మంది కి వస్త్రాల పంపిణీ**

**అంగరంగ వైభవంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు**










బాపట్ల, జనవరి 23, ప్రజా పాలన : నేటి యువత కు ఆశా కిరణం,రాష్ట్రభవిష్యత్తుకు ఆశా జ్యోతి, తాత ఎన్టీఆర్ వారసత్వంతో, తండ్రికి మించిన తనయునిలా, ప్రజాసేవకై నిమగ్న మై, యువ గళం రథసారధిగా చరిత్ర తిరగ రాసిన ఘనత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ కే దక్కుతుందని అనడం,ఏ మాత్రం అతిశయోక్తి కాదని, తెలుగుదేశం పార్టీ బాప ట్ల పార్లమెంట్ సీనియర్ నేత, రి టైర్డ్ ఐ.ఆర్.ఎస్.అధికారి, ఆత్మ బంధు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను, టిడిపి బాపట్ల పార్లమెంటు సీనియర్ నేత దగ్గుమళ్ల ప్రసాదరావు ఆ ధ్వర్యంలో, అంగరంగ వైభవం గా, కనుల పండువగా, పండుగ వాతావరణంలా ఘనంగా నిర్వహించారు. టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరిం చుకుని, దగ్గుమళ్ళ ప్రసాద రావు స్వయంగా, 42 కిలోల భారీ కేక్ ను కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం వేలాదిమంది కి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా టిడిపి సీనియర్ నేత, ఆత్మ బంధు దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ, యువ గళం పాదయాత్ర ద్వారా, యావత్తు తెలుగుజాతిని కదిలించి, నిరంకుశత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ధైర్యంగా పోరాడే విధంగా, స్ఫూర్తిని కలిగించిన మహోన్నత వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. యువగళం పేరు తో యువత గురించి మాత్రమే ఆలోచించకుండా, జగన్ ప్రభు త్వంలో భవిత లేకుండా పోతు న్న ప్రజలకు,ఒక మార్గం చూపారన్నారు. యువగళం పాదయాత్ర ఫలితాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్నాయన్నారు. జగన్ ప్రభుత్వంలో ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేయ డం, ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను హరించడం లాంటి, భయానక వాతావరణంలో బ్రతి కిన ప్రజల గుండెలలో లోకేష్ ధైర్యాన్ని నింపి, యువతలో స్ఫూర్తి ని కలిగించి ఉత్తేజాన్నిచ్చారన్నారు. నేడు రాష్ట్రంలో ప్రజలందరూ ధైర్యంగా మాట్లాడగలుగుతున్నారంటే, అది లోకేష్ పోరాట పటిమ వలన మాత్రమేనన్నారు. రానున్న ఎన్నికలలో యువతకు ఉజ్వల భవిష్యత్ కల్పించడానికి, తెలుగుదేశం- జనసేన పార్టీల కూటమితో ప్రభుత్వం ఏర్పడుతుంద ని, సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తారని అన్నారు. కార్యక్రమంలో తెలు గుదేశంపార్టీ నాయకులు, కార్య కర్తలు, తిరునాళ్లను తలపించే లా వేలాదిగా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# చిన్నారులతో లోకేష్ జన్మదిన వేడుక




నరసాపురం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం వనితా క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కల్యాణి మానసిక వికలాంగుల పాఠశాలలో కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, కాపు వనిత క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులతో కేక్ కట్ చేయించి నారా లోకేష్ కు లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి మానసిక వికలాంగుల పాఠశాల నిర్వాహకులు నళినీ బాబూరావు, కాపు వనిత క్లబ్ కార్యవర్గ సభ్యులు బండి స్వర్ణలత, రంగినీడి భరణి, తోట భారతి, తోట ఆరుణ, కొండవీటి నాగమణి, ఆచంట అన్నపూర్ణ, తోట హేమలత, కంభాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## అందరి సహకారం కావాలి: జోగి రమేష్



పెనమలూరు, ప్రజాపాలన ప్రతినిధి : నియోజకవర్గ వైసిపి పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర మంత్రివర్యులు జోగి రమేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో మీడియా మిత్రులందరినీ పరిచయం చేసుకుని, విలేకరుల సమస్యలను అడిగి తెలుసుకుని అందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటానని సమస్యలను పరిష్కరించే విషయంలో ఎటువంటి అలసత్వం చూపనని ఎంతో కాలంగా మీరు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల విషయంలో, సత్వర పరిష్కార మార్గం చూపుతానని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇళ్ల స్థలాల విషయంలో వారితో చర్చించి సత్వర న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దివంగత నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడలలో నడవడం వలన, కాంగ్రెస్ పార్టీ నుంచి పెడనలో యువత గాని వైయస్ రాజశేఖర్ రెడ్డి నీ అభిమానించే ప్రతి ఒక్క కార్యకర్త మీడియా మిత్రులు అందరి సహకారంతో గెలుపొందడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో పెనమలూరు నియోజకవర్గం నుంచి వైసీపీ పార్టీ నుంచి పోటీ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించి, మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఇందుకు మీడియా మిత్రులందరూ సహకరించాలని కోరారు.

## గుడ్లవల్లేరు మండలంలో వేగవంతమైన కులగణన



గుడ్లవల్లేరు ప్రజాపాలన : గుడ్లవల్లేరు మండలం లో కులగణన సర్వే వేగవంతంగా జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను మండలంలోని సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ తిరుగుతూ ప్రతిఒక్కరి వివరాలను క్షుణ్ణంగా సేకరిస్తున్నారు. కులగణన సర్వేను మండల నోడల్ బృందం ఎంపిడిఓ డి.శ్రీనివాస్, ఎంఆర్వో రహ్మాన్ మస్తాన్, ఇవోపిఆర్డీ దిలీప్ కుమార్, వీఆర్వో లు, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నారు.

## చంద్రాలలో జగనన్న ఆరోగ్య సురక్ష



గుడ్లవల్లేరు ప్రజాపాలన : గుడ్లవల్లేరు మండలము లోని చంద్రాల గ్రామ సచివాలయములో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. రాష్ట్ర ప్రజలందరు ఆరోగ్యంగా వుండాలనే సదాశయంతో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జగనన్నఆరోగ్య సురక్ష రెండవ విడత" కార్యక్రమములో చంద్రాల ప్రజల వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి, అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఇంటింటీకి , సిహెచ్ఓలు,ఎ ఎన్ ఎమ్ లు మరియు వాలంటీర్ లు నిర్వహించిన సర్వేలో గుర్తించిన రోగులను ప్రభుత్వ వైద్యులు మరియు వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందచేసారు. ఈ కార్యక్రమమునకు సర్పంచ్ కె. అర్జున రావు , డాక్టర్ గోపాల్ నాయక్ వారి వైద్య బృందం కళ్ళ డాక్టర్ మరియు వైద్య సిబ్బంది, చంద్రాల పంచాయతీ కార్యదర్శి వి. ఎలిషా రావు , రాజేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాలంటిర్లు, గ్రామం లోని ప్రజలు ఎక్కవ మంది పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేసారు.

## కుమారదేవం లో జగనన్న ఆరోగ్య సురక్ష



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమారదేవం లో జగనన్న సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరం లో సుమారు రెండు వందల ముప్పై మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు ,రాజజమహేంద్రవరం నుండి అగర్వాల్ కంటి హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది వచ్చి కంటి సమస్యలు ఉన్న వారికి అత్యాధునిక యంత్రములతో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందిస్తున్నారు, మరియూ రోగులకు చుక్కల మందు పంపిణీ చేశారు,రోగులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష అద్భుతమైన వారం అని మేము పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే స్తోమత లేక ఉన్న పరిస్థితులలో మాకు ఎంతో మేలు చేశారు అని అన్నారు,ఈకార్యక్రమంలో డాక్టర్ శోభిత ,దేవీశ్రీ లు ,గ్రామ పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ,ఆశా వర్కర్లు, పి. హెచ్.సి డాక్టర్,ఏ.ఎన్.యం లు,వాలంటీర్లు, పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు మండలంలో ఘనంగా నేతాజీ జయంతి



గుడ్లవల్లేరు ప్రజాపాలన : నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 127 జయంతి గుడ్లవల్లేరులో ఘనంగా నిర్వహించారు. గుడ్లవల్లేరు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మంచినీటి చెరువు వద్దగల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి అధ్యక్షుడు గోట్రు కోటేశ్వరరావు, గ్రామపెద్ద చాపరాల రాజా లు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుడివాడ నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగూర్, ఆటో యూనియన్ సభ్యులు ప్రసాద్, జోజి తదితరులు సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ మిఠాయిలు పంచారు. జనసేన ఆధ్వర్యంలో విన్నకోట శివారు జేమ్స్ పేట గ్రామంలో జనసేన గుడ్లవల్లేరు మండల ప్రధాన కార్యదర్శి బుల్లా త్యాగరాజు మాదిగ(బుల్లా కింగ్) నేతృత్వంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, మిఠాయిలు పంచారు.

## యువగళం రథసారథి నారా లోకేష్మండల టిడిపి నాయకులు



కారంపూడి... జనవ రి23...ప్రజాపాలన... ప్రతినిధి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ 41 వ జన్మదిన వేడుకలు కారంపూడి పట్టణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగుతున్నారు అని అన్నారు. లోకేష్ వెంట యువత పెద్ద ఎత్తున కదిలి టీడీపీ విజయానికి కృషి చేయాలి అని కోరారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలి అని కోరారు. జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర తో రాష్ట్ర రాజకీయాలలో పెను ప్రభంజనం సృష్టించిన నాయకుడు లోకేష్ అని అన్నారు. పాదయాత్ర తో వైసీపీ అరాచక పాలన అంతానికి పునాదులు వేసి టీడీపీ గెలుపుకు బాటలు పరిచిన నాయకుడు లోకేష్ అని అన్నారు. లోకేష్ స్ఫూర్తి తో యువత కష్టపడి పనిచేసి టీడీపీ ,జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,మాజీ అధ్యక్షులు చప్పిడి రాము,పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ,మాజీ ఎంపీపీ నాగుల్ నాయక్,నాయకులు తండా మస్తాన్ జాని,మిరియాల వెంకటేశ్వర్లు,గోరంట్ల నాగేశ్వరరావు,తుపాకుల రత్తయ్య,కాల్వ పేరయ్య, నా గారపు రామకృష్ణ,బాలూ నాయక్, ఎస్ పీ అర్ కృష్ణ, నన్నేష,బాజీ, బొంకురి నాగేశ్వరరావు,బొమ్మిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ మెంబర్ గా డాక్టర్ ఎన్ మారేష్ నియామకం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతున్న డాక్టర్ ఎన్ మారేష్ కు రాజ్యాంగబద్ధమైన బీసీ కమిషన్ మెంబర్ గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించడం జరిగింది. డాక్టర్ ఎన్ మారేష్ స్పందిస్తూ తనపై నమ్మకం ఉంచి బీసీ కమిషన్ మెంబర్ గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . బీసీ నాయకుడిగా నాకు గుర్తింపునిచ్చి నన్ను ఒక రాష్ట్ర అధ్యక్షుడిగా చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సజ్జల రామకృష్ణారెడ్డి కి వై వి సుబ్బారెడ్డి కి విజయ సాయి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ కమిషన్ ఆశయాలకు అనుగుణంగా బీసీల రిజర్వేషన్లు పరిరక్షణ కోసం బీసీల హక్కుల కోసం బీసీలకు విద్యా ఉద్యోగాల్లో లభిస్తున్న రిజర్వేషన్ల కోసం కమిషన్ పరిధిలోని అధికారంలో ఉపయోగించుకొని నా విధులు నిర్వహిస్తానని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనలలో 139 బీసీ కులాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీలకు రక్షణ కవచంగా ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ పనిచేస్తుందని తెలిపారు.

## డ్వాక్రా మహిళలకు చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని, చిల్లకల్లు ఎండిఓ కార్యాలయం నం దు జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగో వి డతగా 36 కోట్ల 45 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన నమూనా చెక్కును రాష్ట్ర ప్రభుత్వవిప్ శాస నసభ్యులు సామినేని ఉదయభాను డ్వాక్రా మహిళ లకు అందజేశారుఈ సందర్భంగా ఉదయభాను మా ట్లాడుతూ గత చంద్రబాబు పాలనలో పొదుపు సం ఘాలలోని అక్కాచెల్లెమ్మలకు రుణాలు మాఫీ చేస్తా నంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి చెయ్యకపో గా 0 వడ్డీ పథకం రద్దు చేయడంతో మహిళలు ఆర్థి కంగా చిదిగిపోయి అప్పుల పాలయ్యారన్నారు. కానీ నేడు మన జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాటకు కట్టుబడి వైయస్సార్ ఆ సరా నాలుగో విడత క్రింద రాష్ట్రవ్యాప్తంగా6,394.8 3కోట్ల సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. దీం తో ఇప్పటికే మొత్తంగా 25,571 కోట్ల రూపా యలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఇచ్చిన మాటను సం పూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మం లో ఎండిఓ మేక రమేష్ బాబు, మండల సమైక్య అ ధ్యక్షురాలు ధారావతు శ్యామల, కాకాని పద్మ, గంగి పోగు శిరీష వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు






అవనిగడ్డ నియోజకవర్గం ప్రజా పాలన ప్రతినిది:కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు కూరాకుల ప్రసాద్ ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ టూ సద్వినియోగం చేసుకోండి



కోడూరు మండలం: ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో గల సాలెం పాలెం గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్– 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పిటిసి యాదవ రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వేలాది రూపాయిలు విలువ చేసే టెస్టర్లను ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్నదని ఈ పేజ్ టూ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కోడూరు మండలం కన్వీనర్ పరిసే మాధవరావు, సచివాలయాల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు, ఎంపీటీసీ బడే గంగాధర్ రావు, వైద్య శాఖ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామసాని ఉదయ్ కుమార్ కు కండువా కప్పి ఆహ్వా నించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి వైఎ స్సార్ పార్టీ నేత కామసాని ఉదయ్ కుమార్ ఆ పార్టీ ని విడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి తెదేపాలోకి మాజీ ఎ మ్మెల్యే తంగిరాల సౌమ్య సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవైసీపీ పార్టీ విధి విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలను సహించలేక ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేశారన్నా రు ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



నందిగామ జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యా లయంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు ఈ కార్య క్రమంలో భాగంగా కేకును కోసి ఆయనకు శుభాకాంక్ష లు తెలిపారుఅనంతరం డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు

## ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కు సంఘీభావంగా వైసీపీ కార్యకర్త రాజీనామా



కారంపూడి..జనవరి23..ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని వైసీపీ వీరాభిమాని మైనారిటీ కార్యకర్త షేక్ జమీల్ నరసరావుపేట ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులకు సంఘీభావంగా మంగళ వారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 24, జనవరి 2024**

## రాష్ట్ర భవిష్యత్తు: దిగులు, బెంగ తప్ప ఏమున్నది?

ఒక మాసానికి పైగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆ పార్టీకి చెందిన కొందరు మంత్రులు, శాసనసభ్యులతో ఆడుతున్న వికృత రాజకీయ క్రీడ రాజకీయ పరిశీలకులతో పాటు జన సామాన్యానికి సైతం వెగటు కలిగిస్తోంది. సాక్షాత్తూ రాష్ట్ర క్యాబినెట్‌లో ఉన్న ఒకరిద్దరికి ఈసారి టిక్కెట్టు లభించదని చెప్పేశారు. మరో ఇద్దరు, ముగ్గురు మంత్రులను వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలను కాదని వేరే నియోజకవర్గాలకు పొమ్మంటున్నారు. చాలా నియోజకవర్గాలలో సిట్టింగులను మార్చివేయడమో లేదా కొందరికి టిక్కెట్టు నిరాకరించడమో చేశారు. అలాగే పలు లోక్‌సభ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారిదీ అదే పరిస్థితి. అక్కడకు కొత్త ముఖాల్ని తెచ్చారు. దీనికి ప్రాతిపదిక ఏమిటంటే, ఆయా నియోజకవర్గాలలో సదరు మంత్రులకు ఎదురుగాలి వీస్తోందట. సిట్టింగ్ ఎమ్మెల్యేలంటే నియోజకవర్గాల ప్రజలకు మొహం మొత్తిందట. ఈ పచ్చి నిజాలన్నీ పార్టీ అంతర్గతంగా చేయించిన సర్వేల్లో తేలడంతో.. మరోమాట లేకుండా వైసీపీ అధిష్ఠానం తాము అనుకొన్నది చేసేస్తోంది. ఈ రాజకీయ క్రతువు లక్ష్యం రాష్ట్రంలోని 175 స్థానాలకు 175 పూర్తిగా గెలవడమేనట! ఆశ్చర్యం ఏమిటంటే.. ఫోన్‌కాల్ అందుకొని తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లి పార్టీ పెద్దల్ని కలిసేవరకు సదరు ఎమ్మెల్యేకు తెలియదు తనను ఏ నియోజకవర్గానికి పంపుతారన్న సమాచారం. స్వయంగా ఓ మంత్రి తన నియోజకవర్గ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినట్లు సర్వేలో తేలినపుడు, దానిని వాస్తవం అని అంగీకరించినపుడు.. ఆయన తన పదవిలో కొనసాగడానికి ఏమి నైతిక హక్కు ఉంటుంది? ఎన్నికలు జరిగే వరకు ట్రాన్స్‌ఫర్లు పొందిన మంత్రులు, ఎమ్మెల్యేలు.. ఇపుడు తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు గుడ్‌బై చెప్పినట్లే. నూతనంగా నియమితులైన సమన్వయకర్తలే ఎన్నికల వరకు అక్కడ ఎమ్మెల్యేలుగా చెలామణి అవుతారు. ఇది బోగస్ ప్రజాస్వామ్యం కాదా?సాధారణంగా, ఐదేళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేకు అక్కడి పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో అంతో ఇంతో అనుబంధం ఉంటుంది. మెజార్టీ ప్రజలకు అసంతృప్తి ఉంటే ఉండవచ్చుగానీ.. ఆ ఎమ్మెల్యేలకు పలకరించే స్థాయిలో కొన్ని వందల మంది అనుచరులైనా ఉంటారు. కానీ, గెలిచే అవకాశాలు లేవనే కారణంతో ఉన్నచోట టిక్కెట్టు నిరాకరించి ఆ ఎమ్మెల్యేను వేరేచోటకు పంపిస్తే.. అక్కడి ప్రజలు అతణ్ణి నెత్తిమీద పెట్టుకొంటారా? ఒక చోట తిరస్కరణకు గురైన వారికి మరొక చోట గౌరవాభిమానాలు దక్కుతాయా? ఇందులో లాజిక్కు ఏమిటో జగన్మోహన్ రెడ్డి మాత్రమే చెప్పాలి. ఆయన భావన ఏమంటే.. ఇది తన పార్టీ కనుక తన ఇష్టానుసారం ఎడాపెడా నిర్ణయాలు తీసుకోవచ్చు. అడగడానికి, ప్రశ్నించడానికి ఎవరికీ హక్కులేదు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ముఖ్యమని, రాజకీయ పార్టీకి సైతం కొన్ని విధివిధానాలు, రాజ్యాంగ సూత్రాలు పాటించవలసి ఉంటుందన్న స్పృహ దురదృష్టవశాత్తు ఆయనలో లేదు. అందుకే.. ఒక దశలో పార్టీకి తనే శాశ్వత అధ్యక్షుడిగా నియమించుకొనే దుస్సాహసానికి ప్రయత్నించి చివరకు భంగపడ్డారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల్లోనే బెస్ట్ సీఎం అనిపించుకొంటా, 30 ఏళ్లు ఈ రాష్ట్రానికి నేనే సీఎంగా ఉంటా.. అని చెప్పడం చాలామందికి గుర్తుండే ఉంటుంది. కానీ ఇప్పటివరకు ఉత్తమ ముఖ్యమంత్రి అని అన్పించుకొన్న ఉదంతం కాగడా పెట్టి వెతికినా ఒక్కటీ కన్పించదు. ఉత్తమ నాయకుడు పార్టీలోని అన్ని స్థాయిలలో నాయకత్వాన్ని ప్రోత్సహించగలగాలి. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని ఉండాలి. కానీ, జగన్మోహన్ రెడ్డి తన పార్టీకి చెందిన చాలామంది ఎమ్మెల్యేలను గుర్తుపట్టలేరని పార్టీలో చెప్పుకొంటారు. ఇక పార్టీలోని ద్వితీయశ్రేణి నాయకుల్ని ఆయనేమి గుర్తుపట్టగలరు? ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం అనేది లేనేలేదు. ఇప్పటివరకు మీడియా ద్వారా ప్రజలతో తన భావాలను, ఆలోచనల్ని జగన్మోహన్ రెడ్డి పంచుకొన్న సందర్భమే లేదు. ప్రజల తరఫున ప్రశ్నలు అడిగే మీడియాను ఎదుర్కోవడం ఆయనకు ఇష్టం లేదు. దారుణం ఏమంటే, ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై మంత్రులు కూడా మాట్లాడరు. పిడుక్కీ, బియ్యానికీ ఒకటే మంత్రం అన్న చందంగా.. అంగన్‌వాడీల సమ్మె, ప్రభుత్వోద్యోగుల డిమాండ్లు, ప్రతిపక్ష పార్టీ నేతలపై చేసే విమర్శలు.. ఇలా ప్రతి అంశంలో ప్రభుత్వ సలహాదారు మాత్రమే మీడియా ముందుకొస్తున్నారు. ఒకరిద్దరు మంత్రులైతే.. అసలు తాము నిర్వహిస్తున్న శాఖలేమిటో కూడా మర్చిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. కీలకమైన నీటిపారుదల శాఖను నిర్వహించే మంత్రిగారైతే.. రోజూ ప్రధాన ప్రతిపక్షనేతపై విమర్శలు చేయడం మినహా.. నీటి ప్రాజెక్టుల పురోగతి, అంతర్రాష్ట్ర జల వివాదాలలో రాష్ట్రం హక్కులు పరిరక్షించడానికి తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలను పొరపాటుగా కూడా ప్రస్తావించరు. మరో కీలక రంగమైన ఆర్థికశాఖలో ఏం జరుగుతున్నదో ఎవరికీ అంతుబట్టదు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా, వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పులు మొత్తం ఎంత? వాటిని ఏయే రంగాలలో ఖర్చు చేశారు? బడ్జెట్‌లో జరిపిన కేటాయింపుల ప్రకారం నిధులు ఖర్చు అవుతున్నాయా, లేదా? అనే వివరాలను తొక్కిపెట్టి పారదర్శకతకు పాతర వేసేశారు. ఆ గణాంకాలను తెలుసుకోవడానికి సమాచార చట్టాన్ని ఆశ్రయించినా అందేది అరకొర సమాచారమే. కాగ్ బయటపెట్టే వరకు ఆర్థికరంగం అవకతవకలు తెలుసుకొనే అవకాశం ఎవరికీ లేదు. పైగా తెస్తున్న అప్పులపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయంటూ అప్పుడప్పుడు ఆర్థికశాఖలో పనిచేసే అవుట్ సోర్సింగ్ అధికారులతో ప్రెస్‌మీట్లు పెట్టిస్తున్నారే తప్ప, ఆర్థిక మంత్రి స్పందించరు. ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఈ ఐదేళ్లల్లో ఎన్ని ఉద్యోగాల్ని కల్పించారో చెప్పరు. కేవలం గ్రామవాలంటీర్ల నియామకాల్నే నేటికీ తమ ఉద్యోగాల సృష్టిగా చాటుకొంటున్నారు. ఇక, రాష్ట్రంలో పరిశ్రమల రంగం అంటూ ఒకటి ఉన్నదా అనే అనుమానం అందరికీ కలగకమానదు. అంటే, పెట్టుబడుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీస ప్రయత్నాలు కూడా చేయకపోవడం, దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదికలో రాష్ట్రానికి గల అవకాశాలను చెప్పుకోవడానికి కూడా వెళ్లకపోవడాన్ని క్షంతవ్యం కాని నేరంగానే పరిగణించాలి. ఒకవైపు దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధి కోసం పెట్టుబడుల ఆకర్షణలో ఉరుకులు పరుగులు పెడుతుంటే, ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రం ఈ విషయంలో చతికిల పడిపోయింది.అదేవిధంగా, అయినదానికి కానిదానికి కేంద్ర ప్రభుత్వం ముందు సాగిలపడటమే తప్ప, రాష్ట్రానికి దక్కవలసిన నిధులు, ప్రాజెక్టులు, ముఖ్యంగా 'పునర్వ్యవస్థీకరణ బిలు ' ప్రకారం అందించవలసిన ఏ ఒక్క ప్రయోజనంపై కేంద్రాన్ని గట్టిగా నిలదీసిన సందర్భం లేదు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# భారత రాజ్యాంగంపై విరసం దాడి

విరసం ఇటీవల తమ సభలు జరుపుకుంటూ ఒక అవగాహన పత్రం విడుదల చేసింది. అందులో "భారత రాజ్యాంగవాదం " అనే పద బంధాన్ని ప్రత్యేకంగా ప్రసావించింది. బీజేపీ ఆరెసెస్ శక్తులు ఒకవైపు రాజ్యాంగాన్ని మార్చి మను స్మృతి ని , అసమానతల వర్ణ కుల వ్యవస్థలను వివక్షతలను అమలు చేయడానికి పూనుకున్నాయి. రాజ్యాంగాన్ని లోపలి నుండి చీడ పొరుగులా తొలుసున్నాయి.ప్రతి రంగంలో చుట్టుకు వస్తున్నాయి. పాఠ్య పుస్తకాలను మార్చారు. భారతీయ శిక్షాసిమృతిని మార్చారు. రిజర్వేషన్లు. నీరు గార్చారు. ఈ దశలో బీసీ ఎస్సీ ఎస్టీలు , మహిళలు, ప్రజా స్వామిక శక్తులు భారత రాజ్యాంగాన్ని పరి రక్షించుకోవాలని ఉద్యమాలు చేస్తున్నారు. ఈ దశలో భారత రాజ్యాంగం పై విరసం, విరసం వెనక వున్న శక్తులు మద్దతుగా నిలబడాల్సిందిపోయి తమవంతు ఓ రాయి విసురుతున్నారు. అన్ని ప్రజాస్వామిక హక్కులు కావాలని ప్రజల మద్దతు కోరే ఈ శక్తులు రాజ్యాంగం పై దాడి చేయడం విచిత్రం. విరసం రాజ్యాంగ బద్ధంగా అభివృద్ధి అవకాశాలు అందుకోవాలనుకునే వారిని వారి ఆశల ను నీరు కారుస్తూ భారత రాజ్యాంగంపై దాడి చేయడం దేనికి? ఇది తాము కూర్చున్న కొమ్మను తామే నరుక్కోవడం. ఇది అభివృద్ధి అందుకున్న వాల్లకే మరిన్ని అవకాశాలు అప్పగించి అభివృద్ధి అందుకోలేకపోతున్న వారికి అభివద్ధి ఫలాలను దూరం చేయడం. వారి భాష , విశ్లేషణ వారు చెప్పే అర్థశాస్త్రం పరిమితికి లోబడి సాగింది. కొందరు ఎన్నికల బహిష్కరణ పిలుపుతో విప్లవ వ్యతిరేక పాలక కులాలకు వర్గాలకు అధికారాన్ని అప్పగిస్తున్నారు. అదేపని ఇపుడు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు బీసీ ఎస్సీ ఎస్టీ పేద వర్గాలు అందుకోవడాన్ని , ఆశించడాన్ని వ్యతిరేకిస్తూ ఇదివరకు అందుకున్న వారికే అవకాశాలు వదిలి వేసే పని ముందేసుకున్నారు. ఇది స్పష్టంగా అగ్రవర్ణ అగ్రకులాల ప్రయోజనాలను , ఆధిక్యతను పెంచడానికే. బీజేపీ ఆరెసెస్ శక్తులు చేస్తున్న పనే వీరు కోరుతున్నారు.భారత రాజ్యాంగం అర్థశాస్త్రం కాదు. అది మానవ సంబంధాల శాస్త్రం. ప్రజలు , వారి హక్కులు , ప్రజా ప్రతినిధుల ఎన్నిక, చట్ట సభలు , శాసనాల రూప కల్పన, ప్రజాస్వామిక హక్కులు,,నవ సంబంధాలు, మత స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛ, దేశ సరిహద్దులు, రాష్ట్రాల సరిహద్దులు , వనకబడిన ఆయా సామాజిక వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక కృషి, పరిపాలన వ్యవస్థ, ఆయా ప్రభుత్వ శాఖలు , కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, వాటి పరిధులు, కొత్త రాష్ట్రాల ఏర్పాటు, పౌరసత్వం, ఓటు హక్కు, ప్రభుత్వ పన్నులు , ఆదాయ వనరులలో కేంద్రం, రాష్ట్రం వాటాలు, ఆదివాసీ రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు, కాశ్మీర్ రాష్ట్ర హక్కులు, న్యాయ వ్యవస్థ, జిల్లా, రాష్ట్ర, న్యాయ వ్యవస్థ, సుప్రీం కోర్టు, ఆయా కోర్టుల పరిధులు మొగలైనవి... !!ఇలా రాజ్యాంగంలో ముఖ్యాంశాలు. 3 అంగాలు 1. చట్ట సభలు 2. పరిపాలన. యంత్రాంగం. 3. న్యాయ వ్యవస్థ. య. అంతేగాని భారత రాజ్యాంగం అర్థం శాస్త్రం కాదు. వామపక్ష మార్క్సిస్టులు మావోయిస్టులు నక్సలైట్లు ఇంతకన్న మంచి వ్యవస్థ ను రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే రాజకీయ అర్థశాస్త్ర వాదంతో కాకుండా లెనిన్ , మావో , కాస్ట్రో వంటివాల్లు రూపొందించిన సోవియట్, చైనా , క్యూబా తదితర దేశాల రాజ్యాంగాలతో తులనాత్మక పరిశీలన చేయాలి. అపుడే ఏది బాగుందో ప్రజలు దేన్ని ఇష్టపడుతున్నారో తెలుస్తుంది. ఆ తులనాత్మక పరిశీలనకు భారత రాజ్యాంగాన్ని గురి చేసి లోటుపాట్లను నెలికి తీయవచ్చు. మరింత ఉత్తమమైనవి అంశాల వారీగా సూచించవచ్చు. అంతేగానీ అర్థం శాస్త్రంతో రాజ్యాంగంను చర్చించి కూడదు. అర్థశాస్త్రం అనేక శాస్త్రాల్లో ఒక శాస్త్రం మాత్రమే! వారి అర్థశాస్త్రం, మహిళల ఇంటి శ్రమను , మానవ పునరుత్పత్తి , పిల్లల పెంపకం మొదలైన వాటి అదనపు విలువను సంపద సృష్టిలో వారి వాటాను పరిగణనలోకి తీసుకోలేదని పురుషాధిపత్య పితృస్వామిక పరిమికిలోనైందని సైమన్ దిబోవర్ వంటి ఫెమినిస్టులు చాలా కాలం క్రితమే నిర్ధారించారు. అర్థశాస్త్రవాదం మనిషిని ఆర్థిక సంబంధాల పరిధికి కుదిస్తుంది. ప్రకృతికి మనిషి కి మధ్య సంబంధం అర్థశాస్త్రం పరిధి కాదు. అది తత్వ శాస్త్రం పరిధిలోకి వస్తుంది. తల్లికి శిశువు కు సంబంధం ప్రకృతికి మానవ సంబంధాలకు సంబంధించినది. స్త్రీ పురుష సంబంధాలు, ప్రేమ వివాహం, కుటుంబం మొదలైనవి , మానవీయ విలువలు , సంస్కృతి, మానవ సమాజ పరిణామాల శాస్త్రం. ఆంత్రోపాలజీ , క్లాన్, ట్రైబ్, జాతి, కులం మొదలైన శాస్త్రాలకు సంబంధించినవి. సైన్సు టెక్నాలజీ సాహిత్యం కళలు ఊహాశక్తి, కల్పన, అవసరాలు, వినోదం, మొదలైన శాస్త్రాలకు సంబంధించిన వి. వీటన్నిటిని రాజ్యాంగం , రాజకీయాలు సమాజ పరిణామాన్ని , స్థాయిని అనుసరించి రెగ్యులేటర్ చేస్తూ నిర్వర్తిస్తుంటాయి. అనేక శాస్త్రాల కూడలిగా భారత రాజ్యాంగం ఒక మహోన్నత సామాజిక శాస్త్రం.. ! రాజ్యాంగం రూపంలో ఉన్న మహోన్నత సామాజిక శాస్త్రం. మనుషులందరూ సమానమే. ప్రతి మనిషికి ఒకే విలువ ఒకే ఓటు అనే తత్వ శాస్త్రం రాజ్యాంగ అంతస్సారం. ఇంతకు మించిన తత్వ శాస్త్రం ఇంత వరకు పుట్ట లేదు. లెనిన్ రాజ్యం విప్లవం అనే గ్రంథంలో రెండు ముఖ్యమైన అవగాహన తెలిపాడు. 1. రాజ్యం ను అదృశ్యం చేస్తానని బయలుదేరి అంత కన్న పెద్ద/ బలమైన రాజ్యంగా మారిపోతూ వచ్చింది. 2. ?విప్లవం విజయ వంతం అయ్యాక ఇపుడున్న ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను బోల్షవిక్ స్ఫూర్తితో శిక్షణ ఇచ్చి పని తీసుకుంటాము . భారత జాతీయోద్యమ తర్వాత నెహ్రూ కూడ పాత ఉద్యోగులను, ఉపాధ్యాయులను కొనసాగించారు. అందువల్ల ఇవాళ విద్య, ఉద్యోగ, నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సైంటిస్టులు విప్లవ విజయం చర్వాత కొత్త ప్రభుత్వంలో కూడ కొనసాగుతారు. అందువల్ల వర్తమానంలో విద్య, ఉద్యోగం అభివృద్ధి అందుకున్నవారే రేపు కూడా కొనసాగుతారు. వారి వారసులే సింహ భాగం నూతన అవకాశాలు పొందుతారు. ఏమంటే వారు ఎదిగిన జనరేషన్లు కనక మరింత తొందరగా కొత్త అవకాశాలు అందుకుంటారు. ఇలా ఏ విధంగా చూసినా వర్తమాన అభివృద్ధి అందుకున్నపుడే భవిష్యత్ అవకాశాలు అందుకుంటారు. కొత్తగా ఎదిగే వారికి 20-25 ఏళ్ల విద్య అవసరమవుతుంది. ఇలా ఇపుడు అభివృద్ధి అందుకోలేదని వారు విప్లవం విజయవంతం అయ్యాక అన్ని అవకాశాలు కలిపిస్తే రెండు తరాలు 25 ఏళ్ళు ఆలస్యంగా అభివృద్ధి అందుకోవడం సాధ్యపడుతుంది. అందువల్ల ఇవాళ ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీభారత రాజ్యాంగం ఆసరాతో సమస్త అవకాశాలకోసం , సమస్త రంగాల్లో కృషి చేయడం అవసరం. తద్వారా సంపద అభివృద్ధి చెందుతుంది . జీవన ప్రమాణా లు పెరుగుతాయి. కాల క్రమంలో సాయుధ విప్లవాల అవసరం కూడ కాలం తీరి పోవచ్చు. అందరికి అభివృద్ధి ఫలాలు అందించడానికి రాజ్యాంగాన్ని బడ్జెట్లను చిత్త శుద్ధితో ఉపయోగిస్తే విప్లవాలు అవసరం లేదు. ప్రజాస్వామ్యం సరిగా అమలైన దేశాల్లో ఏదేశంలో కూడా సాయుధ విప్లవాలు విజయవంతం కాలేదు. ప్రెషర్ గ్రూపు గా మిగిలి పోయాయి. విప్లవానంతరం కూడా ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కోరుకున్న చరిత్ర కళ్ల ముందే వింది. లెనిన్ నిర్మించిన సోవియట్ యూనియన్, తూర్పు యూరపు దేశాలు విప్లవానంతరం తిరిగి శాంతియుతంగా ప్రజాస్వామ్యంలోకి వచ్చారు. చరిత్ర నుండి పై విషయాలు గమనించడం అవసరం. అందరూ బాగుండాలి.

అందులో మనం , మనవాల్లుండాలి. భారత రాజ్యాంగంలో మనకు మనమే పొందు పరుచుకున్న అవకాశాలను కాపాడుకోవడానికి మనుధర్మ, బీజేపీ, ఆరెసెస్ ప్రాభవ యుగంలో భారత రాజ్యాంగ పరి రక్షణ అందరి కర్తవ్యం. విరసం తదితర శక్తులు నూతనంగా అభివృద్ధి చెందాల్సిన బీసీ ఎస్సీ ఎస్టీల అవకాశాలు పెంచే విధంగా ఉండాలి తప్ప బీజేపీ ఆరెసెస్ వలె తుంచే విధంగా ఉండకూడదు.



**బి ఎస్ రాములు**

# కర్కశ దాడి

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన బాట పట్టిన అంగన్‌వాడీ మహిళలపై ప్రభుత్వం దుర్మార్గంగా దమనకాండకు పాల్పడింది. గడచిన 41 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా సర్కారులో చలనం లేదు. కోటి సంతకాలు సేకరించి 'జగనన్నకు చెప్పుకుందాం' అంటూ సోమవారం చేపట్టిన కార్యక్రమంపై పోలీస్ పాశవిక నిర్బంధం ప్రభుత్వంలో గూడుకట్టుకున్న కర్కశత్వానికి నిలువుటద్దం. రాజధానికి పయనమైన వేలాది మంది అంగన్‌వాడీలను, వారి పోరాటానికి సంఘీభావం తెలుపుతున్న ప్రజాసంఘాల నేతలను, కార్యకర్తలను రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ పోలీసులు అడ్డగించి అరెస్టులు చేసి బలవంతంగా ఠాణాలకు తరలించారు. రాత్రంతా చలిలో వ్యాన్లలో తిప్పారు. పోలీసుల అడ్డంగింతలను దాటుకొని బెజవాడ చేరుకున్న వేలాది మందినీ ఆదివారం అర్ధరాత్రి నుంచే అరెస్టులు చేసి కదలనీకుండా చేశారు. అరెస్టుల పర్వం సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగింది. సమ్మెపై ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా విజయవాడ ధర్నా చౌక్‌లో బుధవారం నుంచి కొనసాగిస్తున్న అంగన్‌వాడీ సంఘాల నేతల నిరవధిక నిరాహార దీక్షా శిబిరంపై సోమవారం రాత్రి మూడు గంటలకు భారీ ఫోర్స్‌తో పోలీసులు దాడి చేసి టెంట్‌ను కూల్చేశారు. దీక్షలో ఉన్న వారిని బలవంతంగా ఎత్తేశారు. నిరాహార దీక్షలో ఉన్న ఒక నాయకురాలిని ఆస్పత్రికి కాకుండా కొన్ని గంటల పాటు వ్యాన్‌లో తిప్పడంతో సీరియస్ అయింది. ఈ ఉదంతంతో ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎంతగా శత్రుత్వం పెంచుకుందో అర్థమవుతుంది. అంగన్‌వాడీలు చేసిన తప్పేంటి? జీతభత్యాల కోసం, పని భారం తగ్గించాలని, వేధింపులు ఆపాలని కోరుతున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, చట్టాలను, కోర్టు తీర్పులను అమలు చేయమని వేడుకుంటున్నారు. దీనినిసైతం ప్రభుత్వం సహించలేకపోతోంది. తెలంగాణ కంటే వెయ్యి ఎక్కువ పెంచుతామని వాగ్దానం చేశారు కదా అని గుర్తు చేయడమే సర్కారుకు నేరంగా కనిపిస్తోంది. నాలుగున్నరేళ్లు దాటి మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, అన్ని హామీలూ అమలు చేశామని ప్రభుత్వం వల్లిస్తుండగా, తమ సంగతేంటని అంగన్‌వాడీలు ప్రశ్నించడం నేరమా? వారి ఆందోళనలు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కాదు. ఫిబ్రవరి నుంచే దశలవారీగా జరుగుతున్నాయి. చట్టబద్ధంగా సమ్మె నోటీసిచ్చారు. సర్కారు స్పందించకపోవడంతో డిసెంబర్ 12 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ప్రజాస్వామ్యంలో తమ ఉద్యోగులు సమ్మె చేస్తే చర్చించి పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. తన బాధ్యత నిర్వర్తించడంలో సర్కారు ఘోరంగా విఫలమైంది. చర్చలను తంతుగా మార్చి బెదిరింపులకు దిగింది. సమ్మెతో మూతబడ్డ అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టించింది. ఎస్మా వరకు వెళ్లింది. టెర్మినేషన్ ఆర్డర్స్, ఉద్యోగాల భర్తీకి సిద్ధం చేయడం ప్రభుత్వ నిరంకుశానికి పరాకాష్ట. ప్రభుత్వ నిరంకుశ చర్యలకు అదరకుండా బెదరకుండా వీరోచితంగా పోరాడుతున్న అంగన్‌వాడీల తెగువ అభినందనీయమైనది. ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం. రోజు రోజుకూ ఉధృతమైన సమ్మె, సమ్మెకు వివిధ పార్టీల, ప్రజాసంఘాల, మేధావుల నుంచి, ముఖ్యంగా నిరుపేద మహిళల నుంచి పెరుగుతున్న విశాల మద్దతు సర్కారుకు కంటగింపైంది. ఎలాగైనా సరే సమ్మెను భగం చేయాలన్న ప్రభుత్వ ఎత్తులు పారకపోవడంతో ఎంతటి నిర్బంధానికైనా వెనుకాడట్లేదు. చట్టాలను తుంగలో తొక్కి అంగన్‌వాడీ మహిళలపై మగ పోలీసుల విచక్షణా రహిత దాడులు, అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. అంగన్‌వాడీల చలోపై ప్రభుత్వ నిర్బంధానికి నిరసనగా వామపక్ష పార్టీల నేతలు నిరాహార దీక్షకు దిగారు. ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక నిరాహార దీక్షలుగా మారుస్తామని హెచ్చరించారు. ట్రేడ్ యూనియన్లు ఈ నెల 24న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టుదల విడనాడి అంగన్‌వాడీ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి. అంగన్‌వాడీల పోరాటానికి ప్రజలందరూ బాసటగా నిలవాలి. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎలుగెత్తి ఖండించాలి.



# భారతీయుల చారిత్రాత్మక పండుగ



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి: అయోధ్య మహానగరంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం భారతీయుల చారిత్రాత్మక పర్వదినోత్సవమని తోటపల్లి గ్రామ మాజీ సర్పంచ్, నూజివీడు నియోజ కవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో శనివారం అయోధ్య శ్రీరాముని పూజితాక్షతలను, శ్రీ సీతారాముల చిత్రపటం, ఆహ్వాన పత్రికలను గ్రామంలోని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో సున్నితమైన అంశం, ఏ విధమైన వివాదాలకు తావు లేకుండా భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో చాకచక్యంగా భారతీయులందరికీ సయోధ్య కుదురుస్తూ అయోధ్య రామ మందిరం నిర్మాణాన్ని నిర్మించటం ఎంతో గొప్ప విషయంగా పేర్కొన్నారు. శ్రీరాముని ప్రాణ ప్రతిష్టాపన అయోధ్య మహానగరంలో ఆదివారం నిర్వహింప తలపెట్టడం భారతీయులందరికీ ఓ చారిత్రాత్మకమైన అరుదైన పండుగ దినోత్సవం అని అభివర్ణించారు. కుల మతాలకు అతీతంగా, వివాదరహితంగా ఆలయాన్ని శిల్ప చాతుర్యంతో, పురాణేతి హాసాలు ఉట్టిపడేలా ఆలయాన్ని నిర్మింప చేయడం గొప్ప రికార్డుగా పేర్కొన్నారు. అక్కడ శ్రీరాముని ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా గ్రామంలో వెలిగించి ఇంటింటికి పర్యటిస్తూ, శ్రీరామ నామ జపంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా ప్రజలంతా ఐకమత్యంతో భక్తి భావాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. శ్రీ సీతారాములకి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి మోహనరావు, బెజవాడ సోమయ్య, పలగాని శోభనాద్రి, రాజులపాటి మల్లికార్జునరావు, వీరంకి నాంచారయ్య, బ్రహ్మం, రాజులపాటి చిన్నోడు, పామర్తి రంగయ్య, రామభక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



అవనిగడ్డ ప్రజా పాలన ప్రతినిది : తెలుగుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ విధంగా రాబోయే రోజుల్లో మంత్రిగా పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ యొక్క అభిమానాన్ని చాటుకున్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



నందిగామ జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో సుభాష్ చం ద్రబోస్ జయంతి వేడుకలు. పార్టీ కార్యాలయం నం దు. మరియు నేతాజీ విగ్రహం సెంటర్ నందు విగ్ర హా నికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతారా మయ్యమాట్లాడుతూనేతాజీ చిన్న వయసు నుండి సేవా గుణం కలిగినవాడని భారతదేశ స్వాతంత్రం కో సం పోరాడిన వ్యక్తుల్లో మొట్టమొదటివాడని భరత మాత దాస్య శృంఖలాల విముక్తికై అనుక్షణం తపించి న సమరయోధుడు సాయుధ పోరాటం ద్వారానే బ్రి టిషర్ల పాలన అంతమందుతుందని నమ్మిన ధీరుడు ఆజాది హిందూఫౌజు వ్యవస్థాపకుడు జయంతి కానీ వర్ధంతి లేని అమరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అ ని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామయ్య. కో క న్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు. మీడియా స్పోక్స్ పర్సన్ బండారు కేదార్నాథ్ శర్మ. విశ్వకర్మ కౌన్సిల్ యోజన కన్వీనర్ మునగంటి కామేశ్వరరావు. జిల్లా కిసాన్ అధ్యక్షుడు కొత్త సాంబశివరావు. ముఖపాటి నరసింహారావు. తులసి కృష్ణ. ఎర్ర గొర్ల లక్ష్మణ్. ఊ టుకూరు వెంకట సత్యనారాయణ గుప్తా. ఉడత శ్రీధ ర్. కేతేపల్లి ప్రసాద్. షేక్ సుభాని. గో టిక కృష్ణారెడ్డి. నరసింహారావు. తదితల్లి కార్యక్రమంలో పాల్గొన్నారు

# మొగల్తూరులో లోకేష్ జన్మదిన వేడుక



మొగల్తూరు, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, నియోజక వర్గ పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి లు పాల్గొని కేకును కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. నారా లోకేష కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పలువురు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అజాతశత్రువు మన నేతాజీ



గుడ్లవల్లేరు ప్రజాపాలన : సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను తరిమిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని శ్రీసాయి విద్యానికేతన్ అధినేత సింగంశెట్టి ఆదినారాయణ అన్నారు. గుడ్లవల్లేరులోని శ్రీసాయి విద్యానికేతన్ లో మంగళవారం నేతాజీ 127 వ జయంతి వేడుకలలో బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగంశెట్టి బోస్ సేవలను స్మరిస్తూ 1897 జనవరి 23 న జన్మించి, రెండు సార్లు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడైన బోస్ అఖిల భారత ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయపార్టీని, అజాద్ హింద్ ఫౌజ్ అనే జాతీయ సమరదళాన్ని స్థాపించి స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ పాత్ర పోషించారని, బోస్ మరణంలేని అజాతశత్రువని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించి బోస్ సేవలను స్మరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీస్తు కొరకు చంపబడిన వీరుడా నీ త్యాగం మరువరానిది

గోకవరం ప్రజా పాలన జనవరి 23 ఏసువార్తికుడా క్రీస్తు కొరకు ప్రాణం త్యాగం చేసిన వీరుడా నీ ప్రాణ త్యాగము మరువరానిది అని కోరుకొండ గోకవరం సీతానగరాల దానియేలు ప్రేయర్ అండ్ గాస్పల్ టీం గౌరవ అధ్యక్షులు పరదేశి అయ్యగారు కొనియాడారు. కోరుకొండలో ఈరోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అధ్యక్షులు ఉషా కుమార్ ఉపాధ్యక్షులు ఎస్ లాజరస్ కార్యదర్శి ఆర్ రాజకుమార్ సమక్షంలో నివాళులర్పించడం జరిగినది. అనంతరం దానియేలు అండ్ గాస్పల్ ప్రేయర్ టీం లో పెద్దలు మాట్లాడుతూ భారతదేశపు గడ్డ మీద సిలువ రక్తపు జెండాను ఎగురవేసింది నీ కడుపున పుట్టిన పసిబిడ్డలు కూడా ప్రాణ త్యాగం చేశారు అమానుషంగా ఘోరంగా మిమ్మల్ని పెట్రోలు పోసి కాల్చి చంపిన నా భారతదేశం ను క్రీస్తు ప్రేమతో క్షమించిన గొప్ప సువార్త యోధురాలా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ప్రభువు కొరకు హాతసాక్షులుగా మీ రక్తమును ఒలికించిన మీకు మా భారతదేశం ఎప్పటికీ రుణపడి వుంటుంది దైవరాజ్యం లో ఘనుడైన దేవుడు ప్రభువైన క్రీస్తు కుడిపార్శ్వ మందు ఆసీనుడు గా కూర్చున్న అమరుడా మీ ప్రాణ త్యాగం మీరు కార్చిన రక్తం మా భారత దేశంలో వృధాగా పోలేదు ఎంతో మంది కి క్రీస్తు రక్షణ పొందేందుకు అర్హత ను మా దేశం పొందుతూ వుంది మిమ్మల్ని జ్ఞాపకం చేసుకొనేభాగ్యం మీ కొరకు ప్రార్థించే అవకాశం మాకు అనుగ్రహించిన దేవ దేవునికి మహిమ కలుగును గాక దానియేలు ప్రేయర్ అండ్ గాస్పల్ టీం గౌరవ పెద్దలు పరదేశి అయ్యగారు అధ్యక్షులు ఉషా కుమార్ ఉపాధ్యక్షులు ఎస్ లాజరస్ కార్యదర్శి ఆర్ రాజ కుమార్ బత్తిన తిమోతి సమక్షంలో నివాళులర్పించడం జరిగినది.కోరుకొండ, , సీతానగరం

## దానియేలు ప్రేయర్ అండ్ గాస్పల్ టీం



గోకవరం మండలం, మూడు మండలలు కలిపి డానియల్ ప్రేయర్ అండ్ గాస్పల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# అంతటా కన్ఫ్యూజన్

విజయవాడ :అటు జాతీయ సర్వే సంస్థలన్నీ కూడా ఏపీలో మరోసారి జగన్ గెలుస్తాడని చెబుతున్నాయి. టైమ్స్ నౌ నుంచి మొదలుపెడితే జాతీయ పలు సర్వే సంస్థలు జగన్ కు మెజార్టీ ఎంపీ సీట్లు వస్తాయని.. వచ్చేసారి జగన్ దే గెలుపు అంటున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం జగన్ కు అంత అనుకూల వాతావరణం లేదన్న సంగతి అందరికీ తెలిసిందే..ఇక కొన్ని లోకల్ సంస్థలు మాత్రం వచ్చేసారి ఏపీలో టీడీపీ గెలుస్తాయని చెబుతున్నాయి.. కొన్ని జాతీయ సంస్థలు సైతం టీడీపీ, జనసేన కలిస్తే ఆ రెండు పార్టీలదే ఏపీ అంటున్నాయి. ఇటీవల జన్మత్ పోల్స్ అనే సర్వే ఏజెన్సీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. ప్రజల మూడ్ ను తెలుసుకునే ప్రయత్నం చేసింది. వచ్చే ఎన్నికల్లో 116 నుంచి 118 స్థానాల్లో వైసిపి గెలవనుందని ప్రకటించింది. తెలుగుదేశం కూటమి 46 నుంచి 48 స్థానాలకే పడిపోనుందని స్పష్టం చేసింది.ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికలపై ఈ సంస్థ చేసిన సర్వేలో చాలా దగ్గరగా ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్ 63 సీట్లలోపు వస్తాయని అంచనావేయగా నిజమైంది. బీఆర్ఎస్ కు 45 లోపు వస్తాయని తెలుపగా 39కి పరిమితమైంది. అందుకే ఏపీలో ఆ సంస్థ ఫలితాలు వైసీపీకి నమ్మకం కలిగించాయి.కానీ టీడీపీ అనుకూల వాదులు దీన్ని కొట్టిపారేస్తున్నారు. ఏపీలో జగన్ పై వ్యతిరేకత ఉందని ఆయన ఓడిపోవడం ఖాయమని ఘంటాపదంగా చెబుతున్నారు. ఏపీలో క్షేత్రస్థాయిలోనూ జగన్ పై వ్యతిరేకత ఉందని.. అందుకే అభ్యర్థులను మార్చుతున్నట్టు తెలుస్తోంది.

## ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టొద్దని తాసిల్దార్ వినతి పత్రం



గోకవరం ప్రజా పాలన జనవరి 23 :మండల కేంద్రమైన గోకవరంలో ఆటో యూనియన్ సభ్యులు మంగళవారం ఆటో డ్రైవర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుందని వదంతులతో ఆటో డ్రైవర్లు ఈ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా మండల రెవెన్యూ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయవద్దని ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టొద్దని వారు నినాదాలు చేశారు .అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆటో డ్రైవర్లు స్థానిక తాసిల్దార్ కు అందజేశారు.





















**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్
హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# కష్టపడి పనిచేస్తే గుర్తింపు అదే వస్తుంది

నరసాపురం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : ఒక సామాన్య కార్యకర్తగా ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని దీనికి తానే నిదర్శనమని జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు, గోదావరి జోన్- 2 ఎన్నికల కమిటీ సభ్యుడు కూనపరెడ్డి రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనే లక్ష్యంగా 2014లో ఒక సామాన్య కార్యకర్తగా, జనసైనికుడిగా పార్టీలో ప్రవేశించి పార్టీ సిద్ధాంతాలను, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకు వెళుతూ నిరంతరం పార్టీ విజయం కోసం పనిచేస్తున్న తనను గుర్తించిన తమ అధినేత పవన్ కళ్యాణ్ నేటి వరకు అనేక



పదవులతో తనకు తగిన గుర్తింపునిచ్చారని తన బాధ్యతలను మరింత పెంచారని అన్నారు. పార్టీని అమ్ముకునే నాయకుల్లా కాకుండా పార్టీని నమ్ముకున్న ఒక సామాన్య కార్యకర్తకు కూడా తగిన గుర్తింపు లభిస్తుందని తమ అధినేత పవన్ కళ్యాణ్ మరొకసారి రుజువు చేశారని ఆయన అన్నారు.

పార్టీని పటిష్టం చేసేందుకు తాను చేస్తున్న కృషిని గుర్తించిన తమ అధినేత పవన్ కళ్యాణ్ మొదటినుంచి తనకు అండగా నిలిచి 2014లో పార్టీ సేవాదళ్ కన్వీనరుగా, పార్టీ అధ్యక్షుని టీం మెంబరుగా, నరసాపురం పార్లమెంటరీ కమిటీ మెంబరుగా, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబరుగా నియమించి తనకు ప్రత్యేక గుర్తింపునిచ్చారని తెలిపారు. ప్రస్తుతం గోదావరి జోన్- 2 ఎన్నికల కమిటీ మెంబరుగా తనను నియమించి నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసిన ప్రతి సామాన్య కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని పవన్ కళ్యాణ్ మరొకసారి రుజువు చేశారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పదవులు రాక వేరే పార్టీలోకి వెళ్లి పార్టీపై, తమ అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే కొంతమంది నాయకులకు ఇది గుణపాఠమని అయన అన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బాధ్యతతో జిల్లా పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి చినబాబు, రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా రామకృష్ణ అన్నారు.

# సీట్ల పంపకాలపై రాని క్లారిటీ

విజయవాడ, జనవరి 23, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఒకవైపు వైసీపీ అభ్యర్థులను ప్రకటించి ప్రచారాస్త్రాలు ఎక్కుపెడుతోంది. ఈ తరుణంలో టీడీపీ కూడా పార్లమెంట్ నియోజకవర్గాల్లో రా.. కదలిరా అంటూ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం పై విమర్శలు సంధిస్తున్నారు. ఇదంతా బాగున్నప్పటికీ టీడీపీ ? జనసేన మధ్య సీట్ల పంపకాలపై క్లారిటీ రానే లేదు.. ఏ పార్టీకి ఏ సీటు వస్తుందనేదానిపై ఇంకా నిర్ణయం జరగలేదు. కానీ సీటు మాదే.. గెలుపు మాదే.. అంటున్నారు తిరుపతి జనసేన కార్యకర్తలు. ఇంతకీ వాళ్లకున్న నమ్మకమేంటి? సీటు తమకే వస్తుందన్న గ్యారంటీ ఏంటి? తిరుపతి నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. మిత్రపక్షమైన టీడీపీకి సైతం అందని రీతిలో జనసేన వ్యూహాలు రచిస్తోంది. ఈ టికెట్ కోసం టీడీపీలో అరడజను మంది నేతలు పోటీ పడుతుంటే.. జనసేన కార్యకర్తలు మాత్రం తమకే సీటు వస్తుందనే ధీమాలో ఉన్నారు.గతంలో చిరంజీవి గెలిచిన చరిత్ర.. నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సీటు తమకే కేటాయించాల్సిందేనని జనసేన పట్టుబడుతోంది. తాజాగా భేటీ అయిన జనసేన కార్యకర్తలు.. తిరుపతి నుంచే తమ పార్టీ అధినేత పవన్ పోటీ చేయాలనే ప్రతిపాదన తీసుకొచ్చారు. ఆయన పోటీ చేస్తే రాష్ట్రంలో ఎవరికీ రానంత మెజారిటీతో విజయం సాధిస్తామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఓటర్ లిస్ట్‌లో అవకతవకలపైనా జనసేన ప్రత్యేక దృష్టిపెట్టింది. తిరుపతిలో భారీ ఎత్తున దొంగ ఓట్లు ఉన్నాయని.. వాటిని తొలగించేలా ఈసీ దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో.. పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. తిరుపతి నుంచి జనసేన పోటీ చేస్తోందని కేడర్‌కు స్పష్టం చేసిన నేతలు.. బూత్ కమిటీలు, వార్డు కమిటీలను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేసేలా కసరత్తు ప్రారంభించింది. మరోవైపు జనసేన దూకుడు, వరుస సమావేశాలతో టీడీపీ క్యాడర్ అయోమయంలో పడింది.

# వైసీపీ రాజకీయాలు..అన్నదమ్ముల మధ్య విబేధాలు

నెల్లూరు, జనవరి 23,ప్రజాపాలన ప్రతినిధి : ఏపీలో సీఎం జగన్ ఎలక్షన్ 2024 కి సిద్ధమవుతున్నారు. వైనాట్ 175 అంటూ తన రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. అందులో భాగంగా సగానికపైగా అభ్యర్థులను మారుస్తూ జాబితా సిద్ధం చేస్తున్నారు. మరో వారం రోజుల్లో ఎన్నికల ప్రాచారాన్ని కూడా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో టికెట్ విషయంలో భంగపడ్డ అభ్యర్థులు ఇలా తమ అసమ్మతి రాగాన్ని వినిపిస్తున్నారు. అన్నయ్యకు టికెట్ ఇవ్వొద్దని ఓ తమ్ముడు.. కుట్ర చేశారంటూ ఓ ఎమ్మెల్యే ఆవేదన. నాన్ లోకల్‌కు వద్దంటూ మరో నేత మండిపాటు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ సీటు ? హీటు పెరిగిపోతోంది. వైసీపీలో టికెట్లు రానివాళ్ల ఆవేదన ఆగ్రహంగా మారి నిరసనల స్వరం వినిపిస్తోంది.వైసీపీలో.. అసెంబ్లీ, ఎంపీ సీట్లలో ఇన్‌ఛార్జీల మార్పులు చేర్పుల కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటికే నాలుగు లిస్టులు వచ్చాయి. 68 అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల్లో మార్పులు జరిగాయి. టికెట్లు రానివాళ్లు, ఈ మార్పులపై మండిపడుతున్నారు. తిరువూరులో వైసీపీ ఎమ్మెల్యే రక్షణ నిధి స్థానంలో..ఇన్‌ఛార్జీగా స్వామిదాస్‌ను నియమించింది వైసీపీ అధిష్టానం. దీంతో ఎమ్మెల్యే రక్షణనిధి సంచలన వ్యాఖ్యలు చేశారు. టిక్కెట్ దక్కకుండా చేయడానికి గత నాలుగైదు నెలల నుంచి తనపై కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తనను ఇంతగా బాధపెట్టిన తర్వాత అధిష్ఠానం పిలిచినా వెళ్లబోనన్నారు ఆయన. రానున్న ఎన్నికల్లో తప్పకుండా పోటీచేస్తానన్న రక్షణనిధి.. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు.ఇక ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి సొంత ఇంటి నుంచే అసమ్మతి సెగ తగులుతోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నల్లపురెడ్డికి కోవూరు అసెంబ్లీ టికెట్ ఇవ్వొద్దంటూ, ఆయన సోదరుడు రాజేంద్రనాథ్ రెడ్డి..వైసీపీ అధిష్టానానికి విజ్ఞప్తి చేసిన ఆడియో బయటకు రావడం కలకలం రేపింది. కార్యకర్తలను ప్రసన్నకుమార్‌రెడ్డి పక్కనపెట్టారని ఆ ఆడియోలో రాజేంద్ర ఆరోపించారు. ఇక అమలాపురం వైసీపీలో అసమ్మతి సెగలు రేగాయి. ఆత్మీయ సమావేశం పేరుతో వైసీపీ నేత కుంచె రమణారావు బల ప్రదర్శన చేశారు. మంత్రి విశ్వరూప్ టార్గెట్‌గా పరోక్షంగా విమర్శలు ఎక్కుపెట్టారు. అమలాపురం సీటు.. స్థానికులకే ఇవ్వాలని రమణారావు డిమాండ్ చేశారు. అయితే సీట్ల సర్దుబాటు పూర్తయ్యాక గొడవలు సర్దుమణుగుతాయని, అసమ్మతి స్వరాలకు అడ్డుకట్ట పడుతుందని వైసీపీ అధిష్టానం భావిస్తోంది.

# సవాల్ కు ప్రతి సవాల్తె,తెలుగుదేశం టూ వైసిపి



అవనిగడ్డ: ప్రజా పాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి సభ్యులు కొల్లూరి వెంకటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం తాకే అర్హత ముఖ్యమంత్రి కి దళిత ద్రోహి అన్నారు. అవాకులు, శవాకులు పేలుతున్న వారిని నాలుక కోస్తా అన్నరు. వ్యాఖ్యలకు ఈరోజు దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు ఖండించారు. మీడియాతో మాట్లాడుతూ చదువుకున్నవాడినని, నేను ఇన్కమ్ టాక్స్ కట్టి వచ్చానని అన్నారు. నేను చిన్న తనము నుండి ఆస్తి పరుడనని అన్నారు. తెలుగుదేశం పార్టీ విసిరే చిల్లరకు ఆశపడి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మీ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ఎనీ టైం ఎనీ ప్లేస్ కి వస్తానుఅన్నారు. మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి ముఖ్యమంత్రి అర్హుడు కాదనటం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారమే అన్ని జరుగుతాయని అన్నారు. అవనిగడ్డ సర్పంచ్ గొ రుముచ్చు ఉమా మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం రాజకీయ రిజర్వేషన్ ద్వారా తాను సర్పంచ్ నయ్యనన్నారు. ఒకర్ని చులకనగా మాట్లాడటం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ గ్రామ సర్పంచ్ దాసరి విజయ్, అవనిగడ్డ మండల కో- ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుక

భీమవరం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాల యంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు ఆధ్వర్యంలో టిడిపి, జనసేన నాయకులు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసం దర్భంగా పట్టణ టిడిపి, జనసేన అధ్యక్షులు ఇందుకూరి సుబ్రహ్మ ణ్యరాజు, చనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ నారా లోకేష్ అతి చిన్న వయసులోనే వచ్చిన పదవులను బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకున్నారని దేశంలోనే ఏరాజకీయ నాయకుడు నిర్వహిం చలేని యువగళం పాదయాత్రను నిర్వహించి వైసీపీ అరాచక ప్రభుత్వ అవనీతిని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి నవశకానికి నాంది పలికారని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేష్ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి ప్రపంచ బ్యాంకులో ఉద్యోగం నిర్వహించి తెలు గుదేశంపార్టీలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వహిస్తూ ఎమ్మెల్సీగా, పంచాయితీరాజ్ గ్రామీణ మరియు ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల లో వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్లను నిర్మించి ఐటి పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి అందరి హృదయాలలో నిలిచారని ప్రశంసించారు. జనసేన నాయ కులు



బండారు శ్రావణి, టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ, మాదాసు కనక దుర్గ, సయ్యద్ నసీమా బేగం, ఎండి షబీనా గంధం రాధ, ఎద్దు యేసు పాదం, గునుపూడి తిరుపాల్, చెల్లబోయిన సుబ్బారావు, కటికల పల్లారావ్, పంతం వెంకటసతీష్, కొంద్రు శ్రీనివాస్, చెరకుపల్లి సంతోష్ కుమార్ మద్దుల రాము, చల్లబోయిన గోవింద్, బొక్క సూరిబాబు, జంపన ధనరాజ్, పడమట సోమేశ్వరరావు, దొంగ వెంకటేశ్వరరావు, మల్లువలస రాము, పాల శ్రీరామదాసు, భూపతిరాజు బుజ్జిరాజు, విజ్జురోతు రాఘవులు, బొక్క శ్రీను, పాల రామకృష్ణ, పడమట నరసింహమూర్తి, నల్లం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాకరించడానికి తిట్లే కొలమానమా..?

విజయవాడ, జనవరి 23 ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులను మార్చుతూ జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నాలుగు జాబితాలను ప్రకటించారు. దాదాపు 60 మంది వరకు సిట్టింగ్ లను మార్చారు. కొందరికి స్థానచలనం కల్పించారు. మరి కొందరిని ఏకంగా పక్కన పడేశారు. అయితే కొంతమంది విషయంలో మరి ఏకపక్షంగా వ్యవహరించారు. వారి గ్రాఫ్ బాగున్నా రకరకాల కారణాలు చూపి ఉద్వాసన పలకడం విశేషం. టికెట్ దక్కని చాలా మంది నేతలు ఒకే తరహా ఆరోపణలు చేస్తున్నారు.మొన్న ఆ మధ్యన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి విషయంలో జగన్ చేసిన కామెంట్స్ అంటూ ఒక రకమైన ప్రచారం జరుగుతోంది. టికెట్ కావాలంటే రూ.180 కోట్లు డిమాండ్ చేశారని టాక్ నడిచింది. పైగా ఐదు సంవత్సరాల పాటు చంద్రబాబు, పవన్, లోకేష్ లను ఆశించిన స్థాయిలో తిట్టలేదని.. దూకుడు కనబరచలేదని జగన్ ముఖం మీద చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఒక్క మాగుంట విషయంలోనే కాదు.. తమ విషయంలో కూడా ఇదే జరిగిందని పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి చెప్పుకొచ్చారు. తాజాగా మరో ఎమ్మెల్యే రక్షణ నిధి సైతం అదే తరహా ఆరోపణలు చేయడం విశేషం.పెనమలూరు టికెట్ విషయంలో కొలుసు పార్థసారధికి చుక్కెదురు అయ్యింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి పార్థసారథి జగన్ ను కలిసినట్లు తెలుస్తోంది.అయితే గత ఐదు సంవత్సరాలు మీరు ఆశించిన స్థాయిలో పనిచేయలేదని.. మీ సామాజిక వర్గానికి చెందిన అనిల్ కుమార్ యాదవ్ విపక్ష నేతలను టార్గెట్ చేసుకోవడం వల్లే మంత్రి అయ్యారని జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. మీరు అలా చేయకపోవడం వల్లే మంత్రి కాలేకపోయారని.. ఇప్పుడు ఎమ్మెల్యే టికెట్ సైతం ఇవ్వలేనని ముఖం మీదే చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పుడు అదే విషయాన్ని పార్థసారథి బాహటంగా చెబుతున్నారు. టికెట్ దక్కని మరో ఎమ్మెల్యే రక్షణ నిధి సైతం జగన్ విషయంలో ఇదే తరహా చెబుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేవలం విపక్ష నేతలను తిట్టడమే టిక్కెట్లు ఇచ్చేందుకు కొలమానమని అసంతృప్త నాయకులు ఒకే మాదిరిగా చెబుతుండడం విశేషం.

# తెదేపా ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుక



నరసాపురం, జనవరి 23 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని కేకును కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్న వయసులోనే నారా లోకేష్ ఎమ్మెల్సీగా, పంచాయతీరాజ్ మరియు ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి అంది ంచిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. భవిష్యత్తులో నారా లోకేష్ మరిన్ని పదవులు అధిరోహించి పార్టీకి, రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ నరసాపురం, మొగల్తూరు మండలాల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పార్టీ సీనియర్ నాయకులు కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, తుమ్మలపల్లి లక్ష్మీ నారాయణ, మల్లాడి మూర్తి, భూపతి నరేష్, సంకు భాస్కర నాయుడు, మహిళా నేతలు గుడాల సునీత, తిరుమాని శశిదేవి, బోరా చిన్నయమ్మ, పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నెగిటివ్ పైనే ఆశలు

విజయవాడ, జనవరి 23 :ఈసారి ఏపీ ఎన్నికలు హోరాహోరీగా సాగనున్నాయి. అధికార వైసిపి దూకుడు మీద ఉంది. తెలంగాణలో కెసిఆర్ కు ఎదురైన పరాభవాన్ని.. గుణపాఠం గా తీసుకుని జగన్ వ్యూహాలు రూపొందిస్తున్నారు. పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చుతున్నారు. ఇప్పటికే నాలుగు జాబితాలను ప్రకటించి 60 మందిని మార్పు చేశారు. మరో 20 మంది వరకు మార్చుతారని ప్రచారం జరుగుతోంది. కేవలం తెలంగాణలో సిట్టింగులపై వ్యతిరేకతతోనే కెసిఆర్ ఓడిపోయారని గ్రహించి జగన్ ఈ కీలక నిర్ణయాలు



తీసుకుంటున్నారు.మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబు సైతం తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఫార్ములాను అనుసరిస్తున్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందే రేవంత్ రెడ్డి కేసిఆర్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టారు. కేవలం కెసిఆర్ సర్కార్ పై వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. అవినీతిని సైతం ప్రస్తావించారు. వీటికి సంబంధించి వీడియోలను విడుదల చేశారు. అవి ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. ఇప్పుడు అదే పని చంద్రబాబు చేయాలని భావిస్తున్నారు. జగన్ సర్కార్ పై నెగిటివ్ వచ్చేలా వీడియోలను రూపొందించి విడుదల చేసేందుకు టిడిపి కసరత్తు చేస్తోంది. పూర్తిగా డిజిటల్ ప్రచారానికి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు అనుకూల మీడియా ద్వారా జగన్ సర్కార్ పై వ్యతిరేకతను పెంచేలా చంద్రబాబు పావులు కదుపుతున్నారు. అదే సమయంలో సందేశాత్మక వీడియోలతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు.చంద్రబాబు పాజిటివ్ పబ్లిసిటీ కంటే.. వైసిపి పై నెగిటివ్ పబ్లిసిటీ పెంచాలని నిర్ణయించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి తరచూ కారుకు పంచర్ అయిందని.. వారు రిపేరుకు వచ్చిందని, ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ కు ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అనేక వీడియోలను చేసి పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అవి ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. ఈ ప్రయత్నంతోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. ఈ విషయాన్ని గుర్తించిన చంద్రబాబు వైసీపీకి సంబంధించి నెగిటివ్ వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేయాలని నిర్ణయించారు. పూర్తిగా ఈ ఐదేళ్లలో వైసిపి పాలన వైఫల్యాలను ప్రజల ముందు ఆవిష్కరించాలని డిసైడ్ కావడం గమనార్హం. అయితే చంద్రబాబు ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి.


## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జనవరి 23 ప్రజా పాలన ప్రతినిధి భవి ష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలోపట్టణంలో 27,29 వా ర్డులు బాయ్స్ హై స్కూల్ వద్ద నుండి సత్యనారాయ ణపురంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోలోని పథ కా లను ప్రజలకు వివరించారుఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మై నేని రాధాకృష్ణ, కొల్లి మార్షల్ స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు

# పేదరికం తగ్గిందా...!

ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని గత వారం నీతి ఆయోగ్ తాజా నివేదికలో ప్రకటించింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత తొమ్మిది సంవత్సరాల్లో ఏకంగా 24.82 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొంది. 2022-23తో ముగిసిన ఆర్థిక సంవత్సరం నాటికి దేశంలో పేదరికాన్ని తగ్గించామని నివేదికలో వివరించింది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం దీన్ని వ్యతిరేకిస్తోంది. ఇది కేంద్ర ప్రభుత్వం కుట్ర అంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. కేంద్రంలోని మోడీ సర్కార్ సంక్షేమ పథకాల్లో కోత పెట్టడానికి, ఉచిత రేషన్ ఇవ్వకుండా తప్పించుకోవడానికి ఇలాంటి గిమ్మిక్కులు చేస్తోందని విమర్శలు గుప్పించింది. 2022-23 నాటికి గత తొమ్మిది సంవత్సరాల్లో అత్యధికంగా ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్‌లో పేదరికం విశేషంగా తగ్గిందని నీతీఆయోగ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వివరించింది.దేశవ్యాప్తంగా పేదరికం 2013-14 నాటికి 29.17 ఉంటే 2022-23 నాటికి 11.28 శాతానికి దిగి వచ్చింది. 17.89 శాతానికి పేదరికం తగ్గింది. దీనిపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సోషల్ మీడియా



డిపార్టుమెంట్ హెడ్ సుప్రియా శ్రీనాతే బిజెపి సర్కార్‌పై మండపడ్డారు. ఈ లెక్కలన్నీ తప్పులతడక. ఇప్పటి వరకు మోడీ సర్కార్ ఆడుతున్న అబద్ధాల సరసన మరో అబద్ధం వచ్చిచేరిందని, ఇది లేటెస్ట్ జుమ్లా అని విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు ఇలానే బిజెపి అబద్ధాలువల్లే వేస్తుందని ఆమె విమర్శించారు. నీతిఆయోగ్ కూడా వాస్తవాలు దాస్తోందన్నారు. పేదరికం తగ్గిందని చెబుతున్న నీతిఆయోగ్ ఏ ప్రాతిపదికన దీనిపై అధ్యయనం చేసి పేదరికం తగ్గిందన్న అంచనాకు వచ్చిందని ప్రశ్నించారు. నీతిఆయోగ్ నివేదికలో ఇటు ప్రపంచ బ్యాంకు లేదా ఐఎంఎఫ్ ఏ ప్రాతిపదికన లెక్కించిందో ఆ ప్రాతిపదికన తాము లెక్కించి ఈ అంచనాకు వచ్చామని చెప్పలేదని సుప్రియా గుర్తుచేశారు. థర్డ్ పార్టీ స్టోరీలను నీతిఆయోగ్ ముద్రించి నివేదికగా తయారు చేసిందని కాంగ్రెస్‌పార్టీ పేర్కొంది.నీతిఆయోగ్ పేదరికంపై సర్వే గురించి థర్డ్ పార్టీకి సర్వే చేయమని బాధ్యతలు అప్పగించింది. థర్డ్ పార్టీ ఇచ్చిన నివేదికను నీతిఆయోగ్ ముద్రించి విడుదల చేసింది. వాస్తవానికి చూస్తే ప్రభుత్వం చెప్పే లెక్కలు.. గ్రౌండ్ రియాల్టీ వేరుగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ గణాంకాలను బిజెపి ఎన్నికల్లో తమకు అనుకూలంగా వాడుకోవడానికి మాత్రమే పనికి వస్తుందంటోంది కాంగ్రెస్. నీతిఆయోగ్ సర్వేలో దేశంలో నిరుద్యోగం లేనేలేదంటోంది. వాస్తవానికి చూస్తే దేశంలో నిరు ద్యోగ సమస్య విపరీతంగా ఉంది. నిత్యావసర సరకుల ధరలు చుక్కలనంటాయి. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి. వేతనాలు తక్కువగా ఉన్నాయి. పేదరికం విపరీతంగా పెరిగిపోయిందని కాంగ్రెస్ పార్టీ తన వాదన వినిపిస్తోంది. వాస్తవానికి చూస్తే ప్రభుత్వం పేదరికాన్ని నిర్మూలించామని చెప్పి పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ఎగ్గొట్టడానికి చేస్తున్న ప్రయత్నమని కాంగ్రెస్ చెబుతోంది.నీతిఆయోగ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. కాబట్టి వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందవు. ఎందుకంటే వారి ఆదాయం పెరిగింది. వారికి ఇక నుంచి సబ్సిడీలు అందవు. ఉచిత రేషన్ లభించదు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఇస్తున్న ఉచితాల నుంచి వారు దూరంగా కావాల్సి వస్తుందని శ్రీనాతే అన్నారు. నీతిఆయోగ్ నివేదికను అడ్డుపెట్టుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆయాచితంగా లబ్ధిపొందాలనే కుట్ర దీని వెనుక దాగి ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ మాత్రం దేశంలో పేదరికం తగ్గలేదని తమ వాదన వినిపిస్తోంది. దీనికి వారు చెబుతున్న కారణాల ఇలా ఉన్నాయి. ఒకవేళ దేశంలో ఏకంగా 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని చెబుతున్న ప్రభుత్వం వాస్తవానికి చూస్తే దేశంలో వినియోగం ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. ఒకవేళ పేదరికం 11.7% తగ్గిందనుకుంటే ఇక దేశంలో పేదలు కేవలం 15 కోట్లు మంది మాత్రమే ఉన్నట్లు లెక్క.మోడీ సర్కార్ దేశంలోని 80కోట్ల మందికి ఉచిత రేషన్ ఎందుకు ఇస్తోందని ప్రశ్నిస్తోంది. ఇక నీతి ఆయోగ్ నివేదికను థర్డ్ పార్టీ ఎవ్వరు ఆమోదించడం లేదు. వాస్తవానికి ప్రపంచ బ్యాంకు లేదా ఐఎంఎఫ్‌లు పేదరికాన్ని కొలిచే ప్రమాణం ప్రకారం కొలవకుండా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ప్రాతిపదికన కొలిచి పేదరికం నిర్మూలించామని గొప్పలు చెబుతోందని కాంగ్రెస్ పార్టీ బిజెపిపై విమర్శలు గుప్పిస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ వాదన విషయానికి వస్తే యుపిఎ ప్రభుత్వ హయాంలో 27 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తెచ్చామని దీన్ని ప్రపంచబ్యాంకు కూడా ఆమోదించిందని గుర్తు చేసింది. అప్పుడు థర్డ్ పార్టీ గణాంకాలను ప్రపంచబ్యాంకు కూడా ఆమోదించిందని గుర్తు చేసింది. మోడీ ప్రభుత్వం మాత్రం ఈ గణాంకాలు చూపించి తమ డబ్బా తామే కొట్టుకుంటోందని ఎద్దేవా చేస్తోంది. నీతిఆయోగ్ నివేదిక ప్రకారం చూస్తే మోడీ ప్రభుత్వం అన్నీ రంగాల్లో ఘోరంగా విఫలమైందని సాక్ష్యాలతో సహా రుజువైందని చెబుతోంది.పది సంవత్సరాల నుంచి పేదరికం నిర్మూలన గురించి ఆలోచించకుండా అబద్ధాలు వల్లే వేసుకుంటూ పోతోందని కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోడీ సర్కార్‌పై ధ్వజమెత్తింది. నీతిఆయోగ్ పేదరికం నిర్మూలనకు సంబంధించి ప్రధానంగా మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంది. వాటిలో ఆరోగ్యం, విద్య, పోషకాహారం, దీంతో పాటు పిల్లలు, గర్భిణిల ఆరోగ్యం, ఎంత వరకు చదువుకుంది. స్కూల్ అటెండెన్స్, వంట గ్యాస్, శానిటేసన్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటి, స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాలను పరిగణనలోకి తీసుకుంది. కాగా మల్టీడైమన్షల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ)ని కొలిచేందుకు మొత్తం 12 అంశాలను నీతిఆయోగ్ పరిగణనలోకి తీసుకుంటే, గ్లోబల్ ఎంపిఐ విషయానికి వస్తే 10 అంశాలను మాత్రం పరిగణనలోకి తీసుకుంటుంది.

నీతి ఆయోగ్ నివేదికపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ ద్వారా స్పందించారు. నివేదిక పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రోత్సాహకరంగా ఉందన్నారు.దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి బాటలో పట్టించేందుకు తమ కృషి తాజా నివేదిక ద్వారా కనిపిస్తోందన్నారు. భవిష్యత్తులో ప్రతి భారతీయుడి జీవితాలు మరింత మెరుగుపడేందుకు తాము కృషి చేస్తామని మోడీ భరోసా ఇచ్చారు. మరి రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పేదరికం నిర్మూలన అంశం మోడీ సర్కార్‌కు ఎంత వరకు ఉపయోగపడుతుంది.

## ఊహించని ట్విస్టులు...

విజయవాడ, జనవరి 23, ప్రజాపాలన ప్రతినిధి : వైసీపీ నేతలకు లిస్టుల టెన్షన్ పట్టుకుంది. ఇప్పటికే నాలుగు జాబితాలు వచ్చేశాయి. నాలుగోదే ఫైనల్ లిస్టా? లేదంటే ఇంకెన్ని వస్తాయి? ఒకవేళ వస్తే తమ పేరు ఉంటుందా? ఊడుతుందా? ఇలా వైసీపీ ప్రజా ప్రతినిధులకు జాబితా గుబులు పట్టుకుంది. ఏ లిస్ట్ ఏ సీట్లకు ఎసరు పెడుతుందో తెలియడం లేదు.ఏపీలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఎక్కడైతే ప్రక్షాళన అవసరమో అక్కడ నిర్మొహటంగా చేసుకుంటూ వెళ్తోంది. ఇప్పటికే నాలుగు లిస్టులు ప్రకటించిన పార్టీ హైకమాండ్. ఇదే ఫైనల్ లిస్ట్ అని అంతా భావించారు. కానీ, 5వ జాబితాపై ఫోకస్ పెట్టారు వైసీపీ పెద్దలు.వైసీపీ హైకమాండ్ లిస్టుల మీద లిస్టులు రిలీజ్ చేస్తుంటే.. కొందరు ఎమ్మెల్యేలు ఎక్కడ తమ సీటుకు ఎసరు వస్తుందోనని టెన్షన్ పడుతున్నారు. ఇప్పటివరకు 68 చోట్ల మార్పులు చేర్పులు చేపట్టారు. 58 స్థానాల్లో అసెంబ్లీ ఇంఛార్జ్ లను, 10 స్థానాల్లో పార్లమెంట్ ఇంఛార్జ్ లను ప్రకటించారు.ముందుగా ఊహించిన సీట్లే కాదు అసలు ఊహించని సెగ్మెంట్లలో కూడా మార్పులు జరిగిపోతున్నాయి. పార్లమెంటు, అసెంబ్లీ అన్న తేడా లేదు.. అవసరం అనుకున్న ప్రతీ చోట ఇంఛార్జిలు తారుమారు అవుతున్నారు. నా సీటుకి డోకా లేదు అనుకున్న వారికి కూడా తాడేపల్లి ఆఫీసు నుంచి పిలుపు వస్తోంది. పిలుపు వచ్చిందంటే చాలు మార్పు లేదంటే నో టికెట్. ఈ రెండే ఆప్షన్లు వినిపిస్తున్నాయి.ఇలా ఇప్పటికే 28మందికి టికెట్ ఇవ్వలేము అని తేల్చేశారు. మరికొందరిని మాత్రం వేరే సెగ్మెంట్ కు మార్చేశారు. మొదటి రెండు లిస్టుల్లో అనుకున్న చోట్ల మార్పులు జరిగాయి. ఇక మూడు, నాల్గొవ జాబితాలో ఊహించని ట్విస్టులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పెడన లేదా మైలవరం వస్తుంది అనుకున్న జోగి రమేశ్ కు పెనమలూరు టికెట్ ఇచ్చి షాక్ ఇచ్చారు.ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా ఉన్న నారాయణ స్వామికి ఎవ్వరూ ఊహించని విధంగా చిత్తూరు ఎంపీ టికెట్ కట్టబెట్టారు. చిత్తూరు ఎంపీగా ఉన్న ఎన్ రెడ్డప్పకు గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం బాధ్యతలు అప్పజెప్పారు. ప్రస్తుతం హోం మినిస్టర్ గా ఉన్న వనితకు కూడా ట్రాన్సఫర్ తప్పలేదు. వనితను కొవ్వూరు నుంచి గోపాలపురానికి మార్చేశారు.ఇన్నాళ్లూ ధీమాగా ఉన్న వైసీపీ నేతలు ఈ మార్పులు చేర్పులు చూసి కంగుతింటున్నారు. 5వ లిస్టులో మారినా మారొచ్చనే టెన్షన్ పడుతున్నారు. తమ ఫోన్ కు ఏ కాల్ వచ్చినా తాడేపల్లి ఆఫీసు నుంచి కావొచ్చని ఆందోళన చెందుతున్నారు కొందరు నేతలు. మరి మున్ముందు వైసీపీ హైకమాండ్ ఇంకెన్ని ట్విస్టులు ఇస్తుందో చూడాలి.

## గంగాధర నెల్లూరులో వైసీపీ సీటు పంచాయితీ




నెల్లూరు, జనవరి 23,ప్రజాపాలన ప్రతినిధి : చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరులో వైసీపీ సీటు పంచాయితీ రచ్చకెక్కింది. ఉమ్మడి జిల్లాలో ఆరు సెగ్మెంట్లతోపాటు తిరుపతి ఎంపీ స్థానంలో అభ్యర్థులను మార్చేసింది అధిష్టానం. మిగిలిన గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిస్థితి అయోమయంగా మారింది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామికి టికెట్ కేటాయింపు విషయంలో పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఆయనకే టికెట్ ఇవ్వాలని కొందరు.. వద్దని మరికొందరు ఏకంగా బల ప్రదర్శనకు దిగడంతో పరిస్థితి గందరగోళంగా మారింది.చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో రాజకీయం రసకందాయంలో పడింది. డిప్యూటీ సీఎంగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే నారాయణస్వామి.. ఈసారి తన కూతురు కృపాలక్ష్మికి టికెట్ ఇప్పించాలని చేసిన ప్రయత్నాలు ఇప్పటి వరకు ఫలించలేదు. దీంతో మరోసారి పోటీచేసి.. హ్యాట్రిక్ కొట్టాలని నారాయణస్వామి భావిస్తున్నారు. అయితే.. ఆయనకు టికెట్ ఇవ్వొద్దని మరో వర్గం ఆందోళనకు దిగడంతో అయోమయ పరిస్థితి నెలకొంది.గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కొంతకాలంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి వర్సెస్ ప్రభుత్వ సలహాదారు జ్ఞానేందర్‌రెడ్డిగా సాగుతోంది. అధికార పార్టీ విడుదల చేయనున్న నాలుగో లిస్టులో ఈ సెగ్మెంట్ సీటు దక్కేదెవరికో తెలియనుంది. ఈలోగానే పార్టీలోని రెండు వర్గాలు బల ప్రదర్శనలకు దిగడం ప్రారంభించాయి. ఇటీవలే సమావేశమైన జ్ఞానేందర్‌రెడ్డి వర్గం.. నారాయణస్వామికి టికెట్ కేటాయించొద్దని డిమాండ్ చేశాయి.ఇటీవలే జ్ఞానేందర్‌రెడ్డి అనుచరులు, 6 మండలాలకు చెందిన కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామికి టికెట్ కేటాయించొద్దని తీర్మానం చేశారు. అంతేకాదు, నారాయణస్వామి వద్దు.. జగనన్నే ముద్దు అన్న నినాదాలు చేస్తూ.. ప్లకార్డులు ప్రదర్శించారు. నారాయణ స్వామికి టికెట్ ఇస్తే పనిచేయబోమని.. వేరే ఎవరికి టికెట్ ఇచ్చినా భారీ మెజార్టీతో గెలిపిస్తామని తేల్చిచెప్పారు వారంతా.వెంటనే రంగంలోకి దిగిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి వర్గం ఆయనకు మద్దతుగా సమావేశం నిర్వహించింది. 6 మండలాలకు చెందిన నాయకులంతా.. నారాయణ స్వామే ముద్దు.. ఇతరులు వద్దంటూ ప్లకార్డులతో బల ప్రదర్శన చేపట్టారు. వచ్చే జాబితాలో నారాయణస్వామికి టికెట్ ఖరారు కాకపోతే సీఎం జగన్‌ను కలుస్తామని ప్రకటించారు వారంతా. భూకబ్జాలకు పాల్పడుతున్న జ్ఞానేందర్‌రెడ్డి కుటుంబాన్ని ప్రశ్నించినందుకే నారాయణస్వామికి టికెట్ ఇవ్వొద్దంటున్నారని మండిపడుతున్నారు ఆయన వర్గం నేతలు.ఇలా గంగాధర నెల్లూరులో తారస్థాయికి చేరింది వైసీపీ టికెట్ పంచాయితీ. ఎవరికి వారుగా ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా మరో జాబితా విడుదలైతే గానీ నారాయణస్వామి భవితవ్యం తేలే అవకాశం లేదు.

## రాజు వర్సెస్ రాజు

ఏలూరు, జనవరి 23, ప్రజాపాలన ప్రతినిధి : అది టీడీపీకి కంచుకోట నియోజకవర్గం. అలాంటి చోట ఇప్పుడు సీటు నీకా నాకా అంటూ వర్గపోరు సాగుతోంది. ఓవైపు సిట్టింగ్ ఎమ్మెల్యే.. మరోవైపు మాజీ ఎమ్మెల్యే టికెట్ నాదే అంటే నాదే అంటూ పోటీపడుతున్నారు. సీటు తమకే వస్తుందన్న ధీమాతో ఎవరికి వారు ప్రచారం సైతం ప్రారంభించారు. దీంతో ఎవరి వైపు ఉండాలో తెలియక కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ఇద్దరు నేతల మధ్య ఈ కోల్డ్ వార్‌ను అధిష్టానం ఎలా పరిష్కరిస్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఇంతకీ ఆ సెగ్మెంట్ ఏది ? అక్కడ పోటీపడుతున్నా నాయకులెవరు ? తెలుసుకుందాం రండి.ఇది పశ్చిమగోదావరి జిల్లాలోని ఉండి నియోజకవర్గం. 2019 వైసీపీ హవాలోనూ ఈ జిల్లాలో గెలిచిన రెండు నియోజకవర్గాల్లో ఇది ఒకటి. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి మంతెన రామరాజు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఇదే నియోజకవర్గం నుంచి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన శివరామరాజు పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో కృషి చేశారు. ఆయనకున్న ఫాలోయింగ్‌ను చూసిన పార్టీ అధిష్టానం.. 2019లో నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా రంగంలోకి దింపింది. అయితే.. ఆ ఎన్నికల్లో శివరామరాజు ఓటమి పాలయ్యారు. అప్పుడు శివరామరాజు సూచనతోనే మంతెన రామరాజుకు ఉండి టికెట్ కేటాయించింది టీడీపీ అధిష్టానం. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఆయన.. నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక క్యాడర్‌ను తయారు చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిట్టింగ్ ఎమ్మెల్యే.. మరోసారి ఉండి నుంచే పోటీచేసే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. తనకు బెర్త్ కన్ఫార్మ్ అయ్యిందని.. పోటీచేసేది తానేని ప్రకటించి ప్రచారం సైతం ప్రారంభించారు.ఇటీవలి కాలంలో ఇరువురు నేతల మధ్య అంతర్గతంగా పోరు మొదలైంది. ఉండి నుంచి మరోసారి పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే శివరామరాజు తన ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే? ఉండిలో శివరామరాజు ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్నే సిట్టింగ్ ఎమ్మెల్యే వాడుతూ వస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో తన పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేయాలని సూచించడంతో.. ఎమ్మెల్యే మరోచోట టీడీపీ ఆఫీస్‌ను ఓపెన్ చేశారు. దీంతో ఏ కార్యాలయానికి వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు స్థానిక కార్యకర్తలు.మూడేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శివరామరాజు.. ఇటీవలి కాలంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. గత ఎన్నికల్లో పార్లమెంట్‌కు పోటీ చేసినంత మాత్రాన తను సిట్టింగ్ కాకుండా పోనని.. ఉండి ప్రజల ఆశీర్వాదంతో ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని శివరామరాజు చెబుతున్నారు. మరోవైపు.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రామరాజు కూడా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమైన ప్రణాళిక రచించుకుంటున్నారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ.. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న తనను కాదని.. ఇప్పటికే ఒకసారి ఛాన్స్ ఇచ్చిన వారికి అవకాశమెలా ఇస్తారని మంతెన రామరాజు అంటున్నారు.మొత్తంగా ఉండి టీడీపీ రాజకీయం శివరామరాజు వర్సెస్ రామరాజు అన్న చందంగా మారడంతో వర్గపోరు తారస్థాయికి చేరింది. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఉండి నియోజకవర్గంలో కేడర్ విడిపోవడం వల్ల వచ్చే ఎన్నికల్లో పార్టీ పరిస్థితి ఏంటని కార్యకర్తలు, అభిమానులు తలలు పట్టుకుంటున్నారు.

## గుంటూరులో గరం...గరం

గుంటూరు, జనవరి 23,ప్రజాపాలన ప్రతినిధి : గుంటూరు తూర్పు నియోజక వర్గంలో అధికార వైసీపీ పార్టీ ప్రచారంలో దూసుకు పోతోంది. ప్రతిపక్ష పార్టీ మాత్రం ఇంకా అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉంది. అధికార పార్టీ మైనార్టీ అభ్యర్థి నూరి ఫాతిమా ప్రచారంలో ముందున్నారు. కాగా, ప్రధాన ప్రతిపక్షం టీడీపీ టికెట్ ఎవరికి? అన్నది మాత్రం ఇంత వరకు తేలలేదు.గుంటూరు జిల్లాలోని ప్రతిష్టాత్మక నియోజక వర్గాలలో గుంటూరు తూర్పు ఒకటి. ఎప్పటి నుంచో ఇక్కడ ముస్లిం మైనార్టీలు పోటీ పడుతున్నారు. గత రెండు ఎన్నికల్లోనూ వైసీపీ అభ్యర్థి ముస్తఫా గెలిచారు. ఈసారి ఆయన తప్పుకుని తన కూతురు నూరి ఫాతిమాకు టికెట్ ఇప్పించుకున్నారు. దీంతో పార్టీలోని అసమ్మతి వర్గం కూడా వెనుకడుగు వేసింది. దీంతో ఫాతిమా ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. అందరినీ కలుపుకుని ప్రచారానికి నడుంకట్టారు. ఇది ఇలా ఉంటే.. ఫాతిమాపై ఎవరిని పోటీకి దింపాలి అనేదానిపై ప్రతిపక్ష టీడీపీలో ఇంకా స్పష్టత రా లేదు. 1994, 1999 ఎన్నికల్లో ఇక్కడి నుంచి టీడీపీ విజయం సాధించింది. టీడీపీ సీనియర్ నేత లాల్ జాన్ భాషా తమ్ముడు జియావుద్దీన్ ఇక్కడి నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2004 నుంచి గెలుపు కోసం టీడీపీ తంటాలు పడుతున్నా ఫలితం దక్కడం లేదు. 2004లో నంబూరి సుబానీ, 2009లో మస్తాన్ వలీ కాంగ్రెస్ అభ్యర్థులుగా గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో ముస్తఫా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో అప్పటివరకు వైసీపీలో ఉన్న నసీర్ అహ్మద్ ను టీడీపీలో చేర్చుకుని బరిలోకి దింపినా ఫలితం లేకపోయింది. వచ్చే ఎన్నికల్లో ఆయనకు తిరిగి టికెట్ దక్కటం కష్టమే అని టీడీపీ వాళ్లే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలో ముస్లిమేతర అభ్యర్థిని బరిలోకి దించుతారనే ప్రచారం జరుగుతోంది.టీడీపీ తరపున తనకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే గుంటూరు అర్బన్ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ చంద్రబాబును అడిగారు. ఆయన సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్నారు. పార్టీలో పలు పదవులను నిర్వహించారు. కాపు సామాజికవర్గానికి చెందిన ఆయనకు మంచి అనుచరగుణం ఉంది. ఫార్మా రంగంతో పాటు ఆయనకు ఆసుపత్రులు కూడా ఉన్నాయి. 2014లోనూ టీడీపీ వైశ్య సామాజికవర్గానికి చెందిన మద్దాలి గిరిని బరిలోకి దింపింది. గట్టి పోటీ ఇచ్చిన గిరి కొద్ది ఓట్ల తేడాతో ముస్తఫా చేతిలో ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో జనసేనతో పొత్తు ఉండటంతో పాటు ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు కలిసి వస్తుందన్న ఆశతో టీడీపీ ఉంది. దీంతో ముస్లిమేతర అభ్యర్థి అయినా గుంటూరు తూర్పు నుంచి గెలుపొందుతారన్న ఆలోచనలో టీడీపీ శ్రేణులు ఉన్నాయి.ఈ క్రమంలోనే టీడీపీ అధిష్టానంపైన డేగల ప్రభాకర్ ఒత్తిడి పెంచుతున్నారు.

